నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 3-6-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 228 పేజీలు:6 వెల: రూ.1/-

ఆరు దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం

-2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం
-అవరోధాలను అధిగమిస్తూ దేశంలోనే అత్యంత బలీయమైన ఆర్థికశక్తిగా ఎదిగాం
-ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచే తెలంగాణ దోపిడీకి గురైంది
-తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో ముఖ్య మంత్రి కెసిఆర్

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకుంది. ప్రజల ఆశయం జయించి, 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ ఆవిర్భవించిన నాటి దృశ్యం గుర్తుచేసుకుంటే.. ఏ రంగంలో చూసినా విధ్వంసమే. అంతటా అలుముకున్నది గాఢాంధకారమే. అస్పష్టతలను, అవరోధాలను అధిగమిస్తూ తెలంగాణ దేశంలోనే అత్యంత బలీయమైన ఆర్థికశక్తిగా ఎదగడం ఒక చారిత్రాత్మక విజయం.తెలంగాణ ఏయే రంగాలలో ధ్వంసం చేయబడిందో ఆ రంగాలన్నింటినీ మళ్లీ చక్కదిద్ది సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యతను ప్రభుత్వం నిజాయితీగా చేపట్టింది. సమైక్య పాలకులు అనుసరించిన వివక్షా పూరిత విధానాలను మార్చేయడానికి పూనుకున్నది. 'తెలంగాణను పునరన్వేషించుకోవాలి, తెలంగాణను పునర్నిర్మించుకోవాలి' అనే నినాదంతో ముందడుగు వేసింది.తెలంగాణ దృక్పథంతో నూతన విధానాలను రూపకల్పన చేసుకున్నది. తెలంగాణ ప్రజల తక్షణ అవసరాలు, వనరులు, వాస్తవాలు, అందుబాటులో ఉన్న పరిస్థితుల ఆధారంగా వివిధ చట్టాలు ప్రణాళికలు, మార్గదర్శకాలన్నింటినీ రూపొందించుకున్నాం.ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచే తెలంగాణ దోపిడీకి గురైందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 1969లోనే ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిందని, మలిదశ ఉద్యమంలో పాల్గొనే అవకాశం తనకు దక్కిందని చెప్పారు. ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారని వెల్లడించారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సీఎం కేసీఆర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన త్యాగమూర్తులకు నివాళులు అర్పించారు. ఒకసారి పోరాట చరిత్ర, అభివృద్ధి ప్రస్తానాన్ని తలచుకుందామని, భవిష్యత్తు పురోగమనానికి మహోన్నతమైన ప్రేరణగా మలుచుకుందామన్నారు.'తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభసందర్భంలో ప్రజలందరికీ నా శుభాకాంక్షలు. మనం స్వప్నించి, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు దశాబ్ది ముంగిట నిలిచిన ఉజ్వల సందర్భంలో 60 ఏండ్ల పోరాట చరిత్రనీ, పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్నీ ఘనంగా తలుచుకుందాం. భవిష్యత్తు పురోగమనానికి మహోన్నతమైన ప్రేరణగా మలుచుకుందాం.ప్రజల అభీష్టానికి భిన్నంగా తెలంగాణను ఆంధ్రాప్రాంతంతో కలిపి 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ ప్రజలు తమ అసమ్మతిని నిరంతరం తెలియజేస్తూనే వచ్చారు. 1969లో ఎగిసిపడిన తెలంగాణ ఉద్యమం రక్తసిక్తమైంది, దారుణమైన అణచివేతకు గురైంది. 1971 లో జరిగిన ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ డిమాండ్ కు మద్దతుగా ప్రజాతీర్పు వెలువడినప్పటికీ.. దానిని ఆనాటి కేంద్ర ప్రభుత్వం గౌరవించలేదు. ఫలితంగా తెలంగాణ సమాజంలో నాడు తీవ్ర నిరాశా నిస్పృహలు ఆవరించాయి. ఉద్యమాన్ని రగిలించేందుకు కొన్ని ప్రయత్నాలు జరిగినా.. నాయకత్వం మీద విశ్వాసం కలగకపోవడంవల్ల, సమైక్య పాలకుల కుట్రల వల్ల ఆ ప్రయత్నాలు ఫలించలేదు. 2001 వరకూ తెలంగాణలో నీరవ నిశ్శబ్దం రాజ్యమేలింది. 'ఇంకెక్కడి తెలంగాణ' అనే నిర్వేదం జనంలో అలుముకున్నది. ఆ నిర్వేదాన్ని, నిస్పృహని బద్దలు కొడుతూ 2001లో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించే చారిత్రాత్మక పాత్ర నాకు లభించినందుకు నా జీవితం ధన్యమైంది.

అహింసాయుతంగా.. శాంతియుత పంథాలో..

అహింసాయుతంగా, శాంతియుత పంథాలో వివేకం పునాదిగా, వ్యూహాత్మకంగా సాగిన మలిదశ ఉద్యమంలోకి క్రమక్రమంగా అన్ని వర్గాలు వచ్చి చేరాయి. ఈ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మేధావులూ, విద్యావంతులూ, ఉద్యోగ ఉపాధ్యాయులూ, కవులూ, కళాకారులూ, కార్మికులూ, కర్షకులూ, విద్యార్థులూ, మహిళలూ కులమత భేదాలకు అతీతంగా, సిద్ధాంతరాద్ధాంతాలకు తావివ్వకుండా ఏకోన్ముఖులై కదిలారు. వారందరికీ నేటి దశాబ్ది ఉత్సవ సందర్భంగా సవినయంగా తలవంచి నమస్కరిస్తున్నాను. స్వరాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన త్యాగధనులైన అమరులకు హృదయపూర్వకంగా నివాళు లర్పిస్తున్నాను. 2014లో అధికారంలోకి వచ్చిన నాటినుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల ఆశయాలను, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మనసా వాచా కర్మణా అంకితమైంది.

ప్రతిరంగంలోనూ యావద్దేశం నివ్వెరపోయే ఫలితాలను సాధిస్తూ ప్రగతిపథంలో పరుగులు పెడుతున్న తెలంగాణ నేడు పదో వసంతంలో అడుగు పెట్టడం ఒక మైలురాయి. ఈ సందర్భంగా స్వరాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. నేటినుంచి 21 రోజులపాటు ఈ ఉత్సవాలు వేడుకగా జరుగుతాయి. గ్రామస్థాయి నుంచి రాజధాని నగరం వరకూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనాలని కోరుతున్నాను. అటు పోరాటంలోనూ, ఇటు ప్రగతి ప్రయాణంలోనూ ప్రజలు ప్రదర్శించిన అపూర్వమైన స్ఫూర్తినీ, అమరుల ఆశయాలను తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో చేసిన కృషినీ మననం చేసుకుందాం. దేశానికి దిక్సూచిగా నిలిచిన తెలంగాణ ప్రగతిని దశదిశలా చాటుదాం. భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకుందామన్నారు.

ఆ ఉక్కు సంకల్పాన్ని ఏ క్షణమూ విస్మరించలేదు..

2014 జూన్ 2న పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేనొక వాగ్దానం చేశాను. తెలంగాణ రాష్ట్రాన్నిచూసి దేశం నేర్చుకొనే విధంగా, భారతదేశానికే తలమానికంగా ఉండే విధంగా తెలంగాణను తీర్చిదిద్దుతానని ఆనాడు నేను ప్రజలకు హామీ ఇచ్చాను. ఆ ఉక్కు సంకల్పాన్ని ఏ క్షణమూ విస్మరించలేదు. ఏమాత్రం చెదరనివ్వలేదు. తొమ్మిదేండ్ల అనతికాలంలోనే అనేక రంగాలలో మన తెలంగాణ దేశానికే స్ఫూర్తినిస్తున్న రాష్ట్రంగా అవతరించింది.తెలంగాణ ఉద్యమంలో ప్రజలు వ్యక్తం చేసిన ఆకాంక్షల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంపూర్ణమైన అవగాహన ఉంది. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వంవహించిన అనుభవం ప్రాతిపదికగా రాష్ట్ర ప్రజల ఆర్తిని ప్రతిబింబించే విధంగా మేనిఫెస్టోను రూపొందించుకొని చిత్తశుద్ధితో అమలు చేసింది.

ఇప్పుడిది నవీన తెలంగాణ..

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆనాటి పరిస్థితులను నేటి పరిస్థితులతో ఒకసారి బేరీజు వేసుకొని చూస్తే, మనం సాధించిన ఆశ్చర్యకరమైన విజయాలు మన కళ్ళ ముందు కదలాడుతాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ తొమ్మిదేళ్ళ వ్యవధిలో కరోనా మహమ్మారి వల్ల దాదాపు మూడేండ్ల కాలం వృథాగానే పోయింది. ఇక మిగిలిన ఆరేండ్ల స్వల్ప కాలంలోనే వాయువేగంతో రాష్ట్రం ప్రగతి శిఖరాలను అధిరోహించింది.ఇప్పుడు ఇది నవీన తెలంగాణ. నవనవోన్మేష తెలంగాణ. దేశంలో ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా తెలంగాణ మోడల్ అనే మాట మార్మోగుతున్నది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ అభివృద్ధి నమూనా మన్ననలందుకుంటున్నది.

అనేక సవాళ్ళు, అవరోధాల మధ్య నెమ్మదిగా ప్రారంభమైన తెలంగాణ ప్రగతి ప్రస్థానం నేడు పరుగులు తీస్తోందంటే, అందుకు అంకితభావంతో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం, ప్రభుత్వోద్యోగులు, ప్రజా సహకారమే కారణమని సవినయంగా తెలియజేస్తున్నాను.

అభివృద్ధిని సాధించడమేకాదు, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలో కూడా మన రాష్ట్రం నూతన ఒరవడిని దిద్దింది. మానవీయకోణంలో రూపొందించిన పథకాల పట్ల నేడు దేశమంతటా ఆదరణ వ్యక్తమవుతున్నది. తెలంగాణ ప్రభుత్వ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఆచరణీయంగా నిలవడమే కాదు, ఆయా రాష్ట్రాల ప్రజలు తమకు కూడా తెలంగాణ తరహా అభివృద్ధి కావాలని కోరుకుంటున్నారు. మన రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికారులు మన పథకాలపట్ల ఆకర్షితులై, తమ రాష్ట్రాలలో కూడా వీటిని అమలు చేస్తామని ప్రకటించినప్పుడు మనకు ఎంతో గర్వంగానూ ఆనందంగానూ అనిపిస్తున్నది.' అని సీఎం కేసీఆర్ అన్నారు.

మిషన్ భగీరథ ద్వారా నూటికి నూరు శాతం గృహాలకు నల్లాల ద్వారా శుద్ధిచేసిన మంచినీటిని సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సీఎం కేసీఆర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇంటింటికీ నల్లాల ద్వారా శుద్ధిచేసిన నీరు ఇవ్వలేకపోతే.. బిందెడు నీళ్ల కోసం మహిళలు పడే కడగండ్లను నివారించకుంటే, తాను ప్రజలను ఓట్లు అడగనని రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే ప్రతిజ్ఞ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. తాను చేసిన ప్రతిజ్ఞను నిలబెట్టుకున్నట్లు చెప్పారు. ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు.'దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో పశ్చిమబెంగాల్ అట్టడుగు స్థానంలో ఉండగా.. ప్రధాని నరేంద్రమోదీ సొంత రాష్ట్రం గుజరాత్ మూడోస్థానంలో ఉంది. మనం ప్రారంభించిన మిషన్ భగీరథను అనుకరిస్తూ కేంద్రప్రభుత్వం 'హర్ ఘర్ జల్ యోజన' అనే పథకాన్ని అమలుచేస్తోంది. కానీ, అదింకా నూటికి నూరుశాతం లక్ష్యాన్ని చేరుకోలేదు' అని సీఎం అన్నారు.కేంద్ర జలశక్తి శాఖ పరిధిలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ భగీరథ నీటిని పరీక్షలు నిర్వహించి రూపొందించిన వాటర్ క్వాలిటీ ఇన్ఫర్మేషన్ నివేదిక ప్రకారం.. ఒక్క తెలంగాణలోనే 99.95 శాతం నల్లానీళ్లలో కలుషిత కారకాలు లేవని నిర్ధారించిందని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. నేషనల్ వాటర్ మిషన్ అవార్డు, జల్ జీవన్ అవార్డులతో సహా, పలు అవార్డులు, ప్రశంసలు మిషన్ భగీరథకు లభించాయని సీఎం కేసీఆర్ చెప్పారు. 'మిషన్ భగీరథ పథకంతో నేడు తాగునీటి కోసం ప్రజలు మండుటెండలో బిందెలు నెత్తిన పెట్టుకొని మైళ్ళకుమైళ్ళ దూరం నడిచే దృశ్యాలు లేవు. ఖాళీ బిందెలతో ప్రజల ధర్నాలు లేవు. ఫ్లోరైడ్ నీరు తాగడం వల్ల ఫ్లోరోసిస్ బారినపడి ప్రజలు వికలాంగులుగా మారిన దృశ్యాలు మచ్చుకు కూడా నేడు కానరావు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడా ఫ్లోరైడ్ బాధలు లేవన్నది కేంద్రంతో సహా అందరూ అంగీకరించిన వాస్తవం' అని సీఎం వివరించారు.

నేతన్నకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, జూన్2:(నేటినిజం ప్రతినిధి): స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు అండదండగా నిలబడుతోందని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కష్టేఫలి అని విశ్వసించే పవర్‌లూం కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చిందని చెప్పారు.

తెలంగాణ ఏర్పడకముందు గత పాలకుల హయాంలో నేత కార్మికుల బతులకు గాలిలో దీపంలా ఉండేవని మంత్రి కేటీఆర్ అన్నారు.'ఆనాడు చేతినిండా పనికి దొరికేది కాదు. తగిన మార్కెట్ కానీ.. అమ్మకాలు కానీ లేని పరిస్థితి ఉండేదని.. ప్రభుత్వం నుంచి తగిన మద్దతు ధర లభించక, తదితర కారణాలతో చేనేత రంగం కృషించిపోయింది. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే దుర్భర పరిస్థితులు దాపురించాయని' గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు అండదండగా నిలబడుతోందని తెలిపారు. 'మరమగ్గాల కార్మికులు, ఆసాములకు నిరంతరం ఉపాధి కల్పించడానికి 2500 కోట్ల విలువైన బతుకమ్మ చీరల ఉత్పత్తి చేసింది. క్రిస్మస్, రంజాన్ తదితర చీరల అనుమతులను కూడా ఇక్కడి పవర్‌లూం వర్కర్స్‌కే ఇస్తున్నది. ఈ ప్రభుత్వ ఆర్డర్ వల్ల 15వేలకు పైగా కార్మికులు నెలకు ఒక్కొక్కరు 16వేలకు పైగా వేతనాన్ని పొందుతున్నారు.' అని తెలిపారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్‌లో 60 ఎకరాల స్థలంలో 174 కోట్ల వ్యయంతో అపారెల్ పార్క్ పనులు, 88 ఎకరాల స్థలంలో రూ.388 కోట్లతో వీవింగ్ పార్క్ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ రెండు పార్కుల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తయ్యాయి. 4.50 కోట్లతో గోకుల్‌దాస్ ఇమేజెస్ పరిశ్రమ స్థాపించబడి 950 మందికి ఉపాధి కల్పిస్తున్నది. అపారెల్ పార్క్ నిర్మాణం పూర్తయితే దాదాపు 8వేల మంది మహిళలకు ప్రత్యక్షంగా గార్మెంట్ రంగంలో ఉపాధి లభిస్తుంది. అపారెల్ గార్మెంట్ రంగంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రం ద్వారా 2500 మందికి ఇప్పటికే శిక్షణ అందించడం జరిగింది.' అని అన్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని తొలిసారిగా నేతన్నకు బీమా అనే పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కార్మిక క్షేత్రమైన సిరిసిల్లతో సహా తెలంగాణలోని దాదాపు 8వేల మంది నేత, పవర్‌లూం వర్కర్లకు ఈ బీమా వర్తిస్తుంది. దురదృష్టవశాత్తూ ఏ నేత కార్మికుడైన మరణిస్తే వారి కుటుంబానికి రూ.5లక్షలు అందించే ఈ పథకం.. చేనేత, మరమగ్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నది. ఇది నేత కార్మికుల సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఎన్ని కష్టాలను తట్టుకుని చేనేత రంగానికి, పవర్‌లూం రంగాలపై ఆధారపడ్డ కుటుంబాలకు అన్ని వేళలా రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలుస్తుంది. ఇప్పటివరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో 60 మంది నేత కార్మికులు, 4644 మంది మరమగ్గాల కార్మికులను నేతన్న బీమా పథకంలో నమోదు చేయడం జరిగింది. ఈ పథకంలో నమోదై మరణించిన 8 మంది నేతన్న కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం కూడా అందజేశాం. ' అని తెలిపారు.

ఈనెల 9 నుంచి రెండో దశ గొర్రెల పంపిణీ .. మంత్రి తలసాని

హైదరాబాద్, జూన్2:ఈనెల 9నుంచి రెండో దశ గొర్రెల పంపిణీ ప్రారంభమవుతుందని తెలంగాణ పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ? మత్స్యశాఖ ఆధ్వర్యంలో జూన్ 8, 9, 10 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో చేపల ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు.

సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 2018 మార్చి నాటికి కోటి 28 లక్షల గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేసిందన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ లో పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనుండగా, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తెలంగాణ వ్యాప్తంగా ఆయా జిల్లాలు, నియోజకవర్గాల్లో గొర్రెల యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

వృత్తి పనుల వారికి దశాబ్ది ఉత్సవాల కానుక..

-జూన్ 24 నుంచి పోడు పట్టాల పంపిణీ
- పేదలకు ఇండ్ల స్థలాలు
-జూలై నుంచి గృహలక్ష్మి పథకం..
-రెండో విడతలో లక్షా 30 వేల మందికి దళితబంధు
- రజక, నాయీ బ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, కుమ్మరి, మేదరి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థికసాయం

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సంపద పెంచుదాం, ప్రజలకు పంచుదాం.. అనే నినాదంతో సంక్షేమంలో తెలంగాణ స్వర్ణయుగాన్ని ఆవిష్కరించిందని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిచిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల కానుకగా బీసీ కులవృత్తుల కుటుంబాలకు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థికసాయం అందిస్తున్నామని చెప్పడానికి నేనెంతో ఆనందిస్తున్నా. రజక, నాయీ బ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, కుమ్మరి, మేదరి తదితర కుటుంబాల వారికి దీనివల్ల ప్రయోజనం చేకూరుతుంది. అదేవిధంగా గొల్ల కుర్మలకు భారీ ఎత్తున గొర్రెల పంపిణీని చేపట్టిన సంగతి తెలిసిందే. తొలి విడతలో రూ.6,100 కోట్లతో 3.93 లక్షల మంది లబ్ధిదారులకు 82.64 లక్షల గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుతం రెండో విడతలో భాగంగా రూ.5 వేల కోట్లతో 3.38 లక్షల మందికి గొర్రెల్ని పంపిణీ చేసే కార్యక్రమం దశాబ్ది ఉత్సవాల్లోనే ప్రారంభమవుతుంది.2014లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104 మాత్రమే ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతితో నేడు రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,17,115 పెరిగిందని చెప్పారు. పదేండ్ల చిరుప్రాయంలో ఉన్న తెలంగాణ తలసరి ఆదాయంలో దేశంలోని పెద్ద రాష్ట్రాలకన్నా మిన్నగా నిలిచిందని వెల్లడించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని సచివాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను సీఎం కేసీఆర్ లాంఛనంగా ఆరంభించారు. అనంతరం ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. 2014లో రాష్ట్ర జీఎస్‌డీపీ విలువ రూ.5,05,849 కోట్లు మాత్రమే ఉండగా, నేడు రాష్ట్రంలోని అన్నిరంగాలూ ఆర్థికంగా పరిపుష్టి కావడంతో రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.12,93,469 కోట్లకు పెరిగిందన్నారు. అంటే కరోనా, డీమానిటైజేషన్ వంటి సంక్షోభాలు ఏర్పడినప్పటికీ తట్టుకొని 155 శాతం వృద్ధిరేటును నమోదు చేస్తూ, దశాబ్ది ముంగిట తెలంగాణ నిలిచిందని వెల్లడించారు. 'ఇవాళ రాష్ట్రంలో కరెంటు కోతలు లేవు, ఎటుచూసినా వరికోతలే కనిపిస్తున్నాయి. తలసరి విద్యుత్తు వినియోగంలో తెలంగాణ దేశంలోనే ప్రప్రథమ స్థానంలో నిలిచి, ప్రగతి బావుటాను సగర్వంగా ఎగురవేసింది. ఎత్తిపోతలతో తరలించిన నదీ జలాలతో తెలంగాణ బీడుభూములన్నీ తరిభూములయ్యాయి. తెలంగాణ తాగునీటి వ్యథలకు మిషన్ భగీరథ చరమగీతం పాడింది. వృత్తి పనులవారికి ఆర్థిక ప్రేరణనివ్వడంతో తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పరిపుష్టి చేకూరింది. పల్లె ప్రగతితో గ్రామీణ జీవన ప్రమాణాలు పెరిగినాయి. మన ఆదర్శ గ్రామాలు జాతీయ స్థాయిలో అనేక అవార్డులు అందుకుంటున్నాయి. పట్టణాలు, నగరాలు పరిశుభ్రతకు, పచ్చదనానికి నిలయాలై ప్రపంచస్థాయి గుర్తింపును పొందుతున్నాయి. ఏ విషయంలో చూసినా, ఏ కోణంలో చూసినా అనేకరంగాల్లో తెలంగాణ నంబర్ వన్‌గా నిలుస్తున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే.. నిన్నటి ఉద్యమ తెలంగాణ నేడు ఉజ్వల తెలంగాణగా వాసికెక్కింది.

జూన్ 24 నుంచి పోడు పట్టాల పంపిణీ

తెలంగాణ దశాబ్ది వేడుకల వేళ ఆదివాసీ గిరిజనుల చిరకాల ఆకాంక్షను తెలంగాణ ప్రభుత్వం తీరుస్తున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. పోడు సమస్యకు శాశ్వత పరిష్కారంగా గిరిజనులకు తెలంగాణ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పిస్తున్నది. జూన్ 24 నుంచి పోడు పట్టాల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నది. అటవీ భూములపై ఆధారపడిన లక్షా 50వేల మంది ఆదివాసీ, గిరిజనులకు 4 లక్షల ఎకరాల పోడు భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తున్నది. దీనికి రైతుబంధు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నది.

పేదలకు ఇండ్ల స్థలాలు

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సేకరించి ఉన్న ప్రభుత్వ భూముల్లో అర్హులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన నిరుపేదలను గుర్తించి ఆయా గ్రామాల్లో ఇంకా మిగిలి ఉన్న నివాసయోగ్యమైన ప్రభుత్వ భూములను పేదల ఇండ్ల నిర్మాణాల కోసం కేటాయిస్తుంది.

24 జిల్లాల్లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా దానివెనుక ఉండేది మానవీయ కోణమే. పేదలు అనుభవించే ప్రతి సమస్యనూ సూక్ష్మంగా అర్థం చేసుకొని పరిష్కరించే దిశగానే ప్రభుత్వం యొక్క ప్రతి ప్రయత్నమూ కొనసాగుతున్నది. గర్భిణులలో రక్తహీనత సమస్యను నివారించడం కోసం, గర్భస్థశిశువు ఆరోగ్యంగా ఎదగడం కోసం ప్రొటీన్లు, విటమిన్లతో కూడిన పోషకాహారాన్ని న్యూట్రిషన్ కిట్ల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్నది. ఇప్పటికే ఈ పథకం 9 జిల్లాల్లో ప్రారంభమై మంచి ఫలితాలను సాధిస్తున్నది. ఈ దశాబ్ది ఉత్సవాల్లోనే మిగతా 24 జిల్లాల్లోనూ న్యూట్రిషన్ కిట్ల పంపిణీని ప్రభుత్వం ప్రారంభిస్తున్నది.

జూలై నుంచి గృహలక్ష్మి పథకం..

సొంతస్థలం ఉండి కూడా ఇండ్లు నిర్మించుకోలేని పేదల కోసం గృహలక్ష్మి అనే పథకాన్ని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. మహిళల పేరిట అమలు చేసే ఈ పథకాన్ని జూలై నెలలో ప్రారంభిస్తున్నాం. ఈ పథకం కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు మూడు దశల్లో అందించడం జరుగుతుంది. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం రూ.12 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేయబోతున్నది.

రెండో విడతలో లక్షా 30 వేల మందికి దళితబంధు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధనలే శిరోధార్యంగా భావించిన తెలంగాణ ప్రభుత్వం దళితులు స్వశక్తితో, స్వావలంబనతో జీవించాలన్న ఆశయంతో 'దళితబంధు' అనే విప్లవాత్మక పథకాన్ని అమలు చేస్తున్నది. చరిత్రలో ముసుపెన్నడూలేనివిధంగా రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల మొత్తాన్ని నూరుశాతం గ్రాంట్‌గా అందిస్తున్నది. దీనిని లబ్ధిదారులు తిరిగి చెల్లించనవసరం లేదు. ఈ ధనంతో దళితులు తమకు నచ్చిన, ఇష్టం వచ్చిన ఉపాధిని ఎంచుకొని, ఆత్మగౌరవంతో జీవించడానికి ప్రభుత్వం అండదండగా నిలుస్తున్నది. దళిత బంధు పథకం కింద ప్రభుత్వం ఇప్పటివరకూ 50 వేల మంది లబ్ధిదారులకు రూ.5 వేల కోట్లు అందించింది. ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.17,700 కోట్లు కేటాయించుకున్నం. రెండో విడత లక్షా 30 వేల మందికి దళిత బంధు పథకం అందించుకుంటున్నం.హుజూరాబాద్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం దళితబంధు పథకాన్ని అమలు పరిచాం. మిగిలిన 118 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గంలో 1100 మందికి ప్రస్తుతం అందిస్తున్నాం. దళితులు పారిశ్రామిక, వ్యాపార రంగాలలో మరింత ముందుకువచ్చి ప్రగతి సాధించాలన్నది నా ఆకాంక్ష. ఇందుకు అనుగుణంగా లాభసాటి వ్యాపారాలకు ప్రభుత్వం ఇచ్చే లైసెన్సులలో దళితులకు 15 శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తున్నది. ఫర్టిలైజర్ షాపుల కేటాయింపులో, హ

తెలంగాణ కోటి ఎకరాల మాగాణం..!

(దశాబ్ది తెలంగాణ సంబురాల సందర్భంగా)

దేశవ్యాప్తంగా అనేక ఇంజనీరింగ్ అద్భుతాలు భారత మానవాళికి అమూల్య సేవలను అందిస్తూనే ఉన్నాయి. వీటిలో దేశం గర్వించగల లాంగెస్ట్, లార్జెస్ట్, బిగ్గెస్ట్ ఇంజనీరింగ్ మార్వెల్‌గా నిలిచిన 'కాళేశ్వరం లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు (కెయల్ఐపి)' తెలంగాణకే లైఫ్‌లైన్‌గా నిలబడింది.

తెలంగాణ లైఫ్‌లైన్ - ఇంజనీరింగ్ మార్వెల్:

భారత అత్యంత యువ తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నది వరద నీటిని 180 టియంసి వరకు ఎత్తి పోసే ప్రపంచ అతి పెద్ద మల్టీ-స్టేజ్ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్‌తో తెలంగాణ నుంచి కరువుకాటకాలను తరిమేస్తూ, 45 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంతో నిర్మితమై, 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా నిలుస్తూ, 'బంగారు తెలంగాణ' నిర్మాణంలో ప్రధాన భూమికను నిర్వహిస్తూ, 'తెలంగాణ లైఫ్‌లైన్'గా కాళేశ్వరం ఎత్తి పోతల పథకం సగర్వంగా నిలుస్తున్నది. రూ. 80,500 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం నుంచి మె?దలై ఎల్లంపల్లి శ్రీపాద సాగర్ బ్యారేజ్ మీదుగా కొండపోచమ్మ సాగర్ వరకు సాగిన గోదారి నీటి పరుగుల పథకం నేటి ఆధునిక డిజిటల్ యుగంలో 'ఇంజనీరింగ్ మార్వెల్'గా నిలుస్తున్నది. అత్యంత పొడవు, అతి పెద్ద ఇర్రిగేషన్ వ్యవస్థగా 1,832 కిమీ దూరం 1,531 కిమీ గ్రావిటీ కెనాల్, 203 కిమీ టనెల్స్‌తో 20 లిఫ్టులు, 22 పంప్ హౌజులు, 120 భారీ పంపులతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన అద్భుత సివిల్ ఇంజనీరింగ్ కట్టడంగా నిలుస్తున్నది. ప్రతి 3 టియంసీలకు 7,700 యండబ్ల్యూ (7.7 గీగా వాట్) పవర్ వినియోగించుకునే లిఫ్ట్ పంపులు, 20 కొత్త రిజర్వాయర్లు, 5 పాత రిజర్వాయర్లు కలుపుకొని 147.71 టియంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 37.08 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే నిర్మాణాలు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఇప్పటి వరకు అతి పెద్ద లిఫ్ట్ ప్రాజెక్టులుగా అమెరికా కొలరాడో లిఫ్ట్ స్కీమ్, ఈజిప్ట్‌లో గ్రేట్ మ్యాన్‌మేడ్ రివర్‌లు పేరు పొందగా, వాటిని అధిగమిస్తూ తెలంగాణ తల్లి బంగారు కంఠాభరణంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు మన కళ్ళ ముందు అద్భుత నిర్మాణంగా నిలుస్తున్నది.

తాగు, సాగు నీటి పథకాలు:

సాగు నీటికి తోడుగా పరిశ్రమలకు నీటి సరఫరా, హైదరాబాద్‌కు తాగు నీరు అందించుట జరుగుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు కూడా ముడిపడి ఉన్నాయి. ఈ ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల గుండా ఎల్లంపల్లి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులను దాటుతూ వందల కిమీ పొడవున జలసిరులు అందించుటకు ఎల్లంపల్లి నుంచి మేడారం, రామడుగు, మిడ్‌మానేరు, అనంతగిరి, ఇమామాబాద్, మల్లన్నసాగర్‌లను దాటుతూ కొండపోచమ్మ వరకు గోదారి జలాలు గలగల పారుతూ, తెలంగాణ తల్లికి అందమైన హరిత వస్త్రాలను కప్పుతూ రైతుల పాలిట కల్పవృక్షంగా, ప్రజలందరికీ అక్షయపాత్రగా నిలుస్తున్నది. అతి తక్కువ సమయం తీసుకొని మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ (యంఈఐయల్) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులో ప్రపంచంలోనే అతి పెద్ద బాహుబలి పంప్ హైజ్ లక్ష్మీపూర్ వద్ద స్థాపించబడింది. దిగువన ఉన్న కాళేశ్వరం నుంచి ఎగువన ఉన్న కొండపోచమ్మ సాగర్ వరకు 618 మీటర్ల ఎత్తుకు నీటిని లిఫ్ట్ చేయడమనే అసాధ్య కలను సుసాధ్యంగా సాకారం చేసి చూపించడం మన కళ్ళ ముందే జరిగిపోయింది.

వరల్డ్ లాంగెస్ట్, లార్జెస్ట్, బిగ్గెస్ట్ ఇంజనీరింగ్ మార్వెల్ మన తెలంగాణలో నిర్మించబడడం మనందరికీ గర్వకారణమే కాకుండా ప్రపంచ లిఫ్ట్ ఇర్రిగేషన్ చరిత్రలో కాళేశ్వరం ప్రాజెక్ట్ సజీవ సాక్ష్యం, నిత్య సుభిక్షభరితం, భారతమాతకే ఆణిముత్యం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పదేళ్లలో విశ్వవ్యాప్తమైన తెలంగాణ క్రీడాభివృద్ధి పతాక

- క్రీడాకారుల కలలకు కేరాఫ్ తెలంగాణ
-ఎల్‌బి స్టేడియంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు...
-ముఖ్య అతిథిగా హాజరైన సాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో తెలంగాణ క్రీడారంగం అద్భుతమైన, అమోఘమైన విజయాలు సాధించి, దేశానికి ఆదర్శంగా నిలిచిందని స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. ఈరోజు ఎల్‌బి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ, అనేక పోరాటాలు త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల మాదిరిగానే అంచలంచెలుగా క్రీడా రంగాభివృద్ధిని సాధించుకున్నామన్నారు. ఈ పదేళ్లలో తెలంగాణ క్రీడా ప్రగతి దేశానికే తలమానికంగా తీర్చిదిద్దబడిరదన్నారు. క్రీడారంగ రిజర్వేషన్లు, నగదు ప్రోత్సాహకాల పెంపు, క్రీడా మైదానాల నిర్మాణం, గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, తదితర విప్లవాత్మకమైన నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రగతి దూసుకుపోతుందన్నారు. మన రాష్ట్ర దేశ గౌరవాన్ని నిలబెట్టేది, కాపాడేది క్రీడాకారులేనని.. క్రీడాకారులు ఆత్మగౌరవాన్నీ కోరుకుంటారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడాకారుల ఆత్మగౌరవాన్ని జాతి తల ఎత్తుకునేలాగా సమున్నతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు. కేసీఆర్ ఆలోచనలు, ఆశయాలకు భిన్నంగా పనిచేసే ఎవరినైనా ఉపేక్షించబోమని, తెలంగాణ క్రీడాకారుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ కొట్టే విధంగా ప్రవర్తించే ఎవరినైనా సహించబోమన్నారు. ఇటీవల స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన సీఎం కప్ పోటీల విజయవంతానికి కృషిచేసిన 618 మండలాల, 33 జిల్లాలా అధికారులు, సిబ్బంది, వ్యాయామ, ఉపాధ్యాయులు మరియు మండల జిల్లా, స్థాయి క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాభిమానులు, కోచులు కార్యాలయ సిబ్బంది మరియు నాలుగో తరగతి సిబ్బంది, గ్రౌండ్స్ మెన్ అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కేసీఆర్ గారి నాయకత్వంలో మరింతగా క్రీడాభివృద్ధి సాధించే దిశగా కంకణబద్ధులై పనిచేయాలని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, కోచ్‌లు, స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు, కార్యాలయ సిబ్బంది, నాలుగో తరగతి, సిబ్బంది పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

కొమరోస్‌లోని పోర్ట్ అంజివాన్‌ను సందర్శించిన ఐఎన్ఎస్ త్రిశూల్

న్యూఢిల్లీ, జూన్2:భారతీయ నావికాదళ సుదూర విస్తరణలో భాగంగా, ఐఎన్ఎస్ త్రిశూల్ 31మే నుంచి 02 జూన్ 2023వరకు కొమరోస్ లోని పోర్ట్ అంజొవాన్‌ను సందర్శించింది. నౌక 31 మే 2023న అంజొవాన్ ద్వీపంలో లంగరు వేయగా, పౌర-సైనిక నాయకత్వం ఆహ్వానం పలికింది. పర్యటనలో భాగంగా, కమాండింగ్ అధికారి కెప్టెన్ కపిల్ కౌశిక్, అంజొవాన్ లోని ప్రభుత్వ సీనియర్ అధికారులను కలుసుకున్నారు. ఓడ రేవులో నౌక ఉన్న సమయంలో కొమరోస్ సాయుధ దళాలు, కొమరోస్ కోస్ట్‌గార్డ్ , క్రీడా స్థావరాలలో వృత్తిపరమైన సంభాషణలు, కొమరోస్ రక్షణ దళాలతో ఉమ్మడి యోగా సెషన్‌ను చేపట్టారు.

కొమరోస్ కోస్ట్‌గార్డ్ సిబ్బంది కోసం ఒబిఎంల నిర్వహణపై శిక్షణా వర్క్‌షాప్‌ను నిర్వహించారు. దానితో పాటుగా కమ్యూనికేషన్ పరికరాల మరమ్మత్తులలో, పోర్ట్ కంట్రోల్ వద్ద నావిగేషన్ రాడార్ డిస్‌ప్లే ఏర్పాటులోనూ కొమొరియన్ కోస్ట్‌గార్డ్‌కు ఓడ తోడ్పాటునందించింది.

అంజొవాన్ స్థానిక ప్రజల కోసం వైద్య శిబిరాన్ని కూడా నౌక నిర్వహించింది. దాదాపు 500మంది ఈ శిబిరం నుంచి లబ్ధిపొందారు. సాధారణ ఆరోగ్య పరీక్షలు మాత్రమే కాకుండా ఆప్తాల్మిక్ (నేత్ర) కార్డియోవాస్క్యులార్ (హృదయ సంబంధ), ఇఎన్‌టి (ముక్కు, చెవి)కి సంబంధించిన పరీక్షలను కూడా నిర్వహించారు.

రాష్ట్ర బీసీ కమిషన్‌లో ఘనంగా నిర్వహించిన దశాబ్ది ఉత్సవాలు.

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్రం 10 ఏళ్లలోనే ఊహించని ప్రగతిని సాధించిందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు.

ప్రభుత్వం నగర్వంగా నిర్వహిస్తున్న రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు చరిత్రలో మరుపురాని మధుర ఘట్టంగా నిలుస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల లో భాగంగా ఖైరతాబాద్ లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సిహెచ్ ఉపేంద్ర, కె కిషోర్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

నేషనల్ స్టార్టప్ అవార్డ్స్ 2022 విజేతలు మరియు ఫైనలిస్ట్‌లకు హ్యాండ్‌హోల్డింగ్ సపోర్ట్ ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్2:కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ, ఆహారం, టెక్స్‌టైల్ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ 16.01.2023న జాతీయ స్టార్టప్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకటించిన నేషనల్ స్టార్టప్ అవార్డ్స్ 2022 విజేతలు మరియు ఫైనలిస్ట్‌ల కోసం హ్యాండ్‌హోల్డింగ్ సపోర్ట్‌ను 02.05.2023న డిపిఐఐటి సెక్రటరీ శ్రీ రాజేష్ కుమార్ సింగ్ ప్రారంభించారు.

హ్యాండ్‌హోల్డింగ్ కార్యక్రమం బహుళ వర్చువల్ మరియు ఫిజికల్ సెషన్‌లు, డెలిగేషన్‌లు, షోకేస్‌లు మరియు ప్రత్యేక మద్దతు ద్వారా నిర్వహించబడుతుంది. విజేతలు మరియు ఫైనలిస్టుల వృద్ధిని సులభతరం చేయడానికి స్టార్టప్‌లు సవాళ్లను అధిగమించి మరింత గొప్ప విజయాన్ని సాధించడంలో సహాయపడే లక్ష్యంతో వివిధ రకాల కార్యక్రమాల ద్వారా మార్గనిర్దేశం చేయబడతాయి. స్టార్టప్‌ల సంపూర్ణ అభ్యాసం ద వృద్ధి కోసం, స్టార్టప్‌లకు అనుకూలమైన మరియు అంకితమైన మద్దతును అందించడానికి డిపిఐఐటి విభిన్న ట్రాక్‌లను రూపొందించింది. ఈ ట్రాక్‌లు పెట్టుబడిదారుల పిచింగ్, ప్రభుత్వ కనెక్షన్‌లు, కార్పొరేట్ ద యునికార్న్ ఎంగేజ్‌మెంట్‌లు, బ్రాండ్ షోకేస్ మరియు అంతర్జాతీయ మార్కెట్ యాక్సెస్‌ను అందించడానికి క్యూరేట్ చేయబడ్డాయి.

హ్యాండ్‌హోల్డింగ్ సపోర్ట్ స్టార్టప్‌లకు అత్యుత్తమ ప్రదర్శన, లెర్నింగ్ ద నెట్‌వర్కింగ్ అవకాశాలను అందించడం, వారి బ్రాండ్‌పై నమ్మకాన్ని పెంపొందించడం, వారి ఉత్పత్తి చుట్టూ సంచలనాన్ని సృష్టించడం మరియు వారి సంభావ్య కస్టమర్‌లను చేరుకోవడానికి అవసరమైన మార్గాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని అమలు చేయడానికి అనేక మంది భాగస్వాములు ఆన్‌బోర్డ్ చేయబడ్డారు. ఇందులో ప్రభుత్వ ఇ-మార్కెట్‌ప్లేస్, సిడ్బి, ఐబిసిఎ, ఐఎఎన్, హెచ్ఎస్‌బిసి, మోబిక్విక్, గుడ్ గ్లామ్ గ్రూప్, పిహెచ్‌డిసిసిఐ మరియు వయాకామ్ 18 లాంచ్ ఈవెంట్‌లో ప్రధాన భాగస్వాములుగా ఉన్నాయి.

నేషనల్ స్టార్టప్ అవార్డ్స్ 2020 కింద అందించబడిన హ్యాండ్‌హోల్డింగ్‌లో భాగంగా 9 ట్రాక్‌లు, మంత్రిత్వ శాఖలు, పెట్టుబడిదారులు, కార్పొరేట్లు మరియు మెంటర్‌లతో 400+ కనెక్షన్‌లు సులభతరం చేయబడ్డాయి. విజేతలపై 12 ఎపిసోడ్‌లు దూరదర్శన్ స్టార్టప్ ఛాంపియన్స్‌లో ప్రసారం చేయబడ్డాయి మరియు 192 మంది ఫైనలిస్టులు పరిశ్రమ నిపుణుల నుండి మెంటర్‌షిప్ పొందారు. అదేవిధంగా, నేషనల్ స్టార్టప్ అవార్డ్స్ 2021 కింద అందించబడిన హ్యాండ్‌హోల్డింగ్‌లో భాగంగా 7 ట్రాక్‌లలో, విజేతలు మరియు ఫైనలిస్టుల కోసం 30 కంటే ఎక్కువ నాలెడ్జ్ సెషన్‌లు మరియు 10+ పిచింగ్ సెషన్‌లు నిర్వహించబడ్డాయి. దీనికి అదనంగా, కోహోర్ట్ 185+ గంటల మెంటర్‌షిప్‌ను పొందింది. దుబాయ్ ఎక్స్‌పోలో ప్రదర్శించడానికి 110 కంటే ఎక్కువ స్టార్టప్‌లకు ప్రత్యేక అవకాశం కూడా అందించబడింది.

స్టార్టప్ ఇండియా, డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) కింద భారత ప్రభుత్వ ప్రధాన చొరవ ఇది. ఆర్థికంగా, సామాజికంగా మరియు ఆర్థికంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అత్యుత్తమ స్టార్టప్‌లను గుర్తించి రివార్డ్ చేయడానికి నేషనల్ స్టార్టప్ అవార్డ్స్ (ఎన్ఎస్ఏ)ను రూపొందించింది. నేషనల్ స్టార్టప్ అవార్డ్స్ యొక్క మొదటి రెండు ఎడిషన్‌లు 80+ విజేతలు మరియు 300+ ఫైనలిస్ట్‌లకు రివార్డ్ మరియు గుర్తింపు పొందాయి. 17 సెక్టార్‌లలో 41 స్టార్టప్‌లు మరియు 50 సబ్ సెక్టార్‌లు, 2 ఇంక్యుబేటర్లు మరియు 1 యాక్సిలరేటర్ జాతీయ స్టార్టప్ అవార్డ్స్ 2022 విజేతలుగా గుర్తించబడ్డాయి. ఆదర్శప్రాయమైన విజేతలు కాకుండా, 82 ఫైనలిస్ట్ స్టార్టప్‌లు వివిధ రౌండ్ల మూల్యాంకనం ద్వారా తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నాయి.

రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉంది... : జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, జూన్2:తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి , శ్రీ జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని శ్రీ జి. కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లోని చారిత్రక గోల్కొండ కోటలోకేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. జాతీయ జెండాను ఎగురవేసిన శ్రీ కిషన్ రెడ్డి సిఆర్పిఎఫ్, సీఐఎస్ఎఫ్ గౌరవ వందనం స్వీకరించారు.

ప్రజల పోరాటం, త్యాగాల వల్లనే తెలంగాణ సాకారమైందని పేర్కొన్న శ్రీ కిషన్ రెడ్డి , తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు.

తెలంగాణ అభివృద్ధికి గత 9 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన చర్యలను శ్రీ కిషన్ రెడ్డి వివరించారు.

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.1,20,000 కోట్లు వెచ్చించామని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు. రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టడమే కాకుండా, రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రైల్వే శాఖ ఆధునీకరిస్తోందన్నారు. ఆధునీకరణ కోసం మరో 30 రైల్వే స్టేషన్‌లను ఎంపిక చేశామన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను కలుపుతూ రెండు కొత్త సూపర్‌ఫాస్ట్ రైల్వే లైన్‌ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని శ్రీ కిషన్ రెడ్డి వివరించారు. రెండు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాన్ని ఎక్కువ చేయడానికి చేపట్టే కార్యక్రమానికి అవసరమైన సర్వేలను నిర్వహించాలని రైల్వే అధికారులనకు ఆదేశాలు జారీ అయ్యాయని మంత్రి తెలిపారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)ని గత ఏడాది ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జాతికి అంకితం చేసిన అంశాన్ని శ్రీ కిషన్ రెడ్డి తన ప్రసంగంలో గుర్తు చేశారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (అఃఅ) రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా '' 9 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు" పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. '9 సంవత్సరాల సేవ, సుపరిపాలన,గరీబ్ కళ్యాణ్'పై కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ప్రచురించిన బుక్‌లెట్‌ను కూడా ఆయన విడుదల చేశారు.

దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని రాజ్‌భవన్‌లలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

'ఆజాదికాఅమృతమహోత్సవ్' కార్యక్రమంలో భాగంగా గోల్కొండ కోటలో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించింది. భారతదేశం అంతటా కోటలు, వాటి ప్రసిద్ధ చరిత్రను ప్రచారం చేసి సాంస్కృతిక వారసత్వానికి గుర్తింపు తేవడం లక్ష్యంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న 'ఖిలాబెర్ కహనియా' పేరిట నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

'ఖిలాబెర్ కహనియా' కార్యక్రమం కింద ఇప్పటికే చిత్తోర్‌ఘర్, కాంగ్రా వంటి కోటలలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు జరిగాయి. బితూర్ ఫోర్ట్, మండూ ఫోర్ట్, ఝాన్సీ ఫోర్ట్ , కాంగ్లా ఫోర్ట్ తదితర ప్రాంతాలలో కూడా 'ఖిలాబెర్ కహనియా' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కేంద్ర పురావస్తు శాఖ (ఎాఎ), వివిధ ప్రాంతీయ సాంస్కృతిక కేంద్రాలు, లలిత కళా అకాడమీ, సంగీత నాటక అకాడమీ, సీసీఆర్టీ , సాహిత్య అకాడమీ లాంటి సంస్థల సహకారంతో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆయుష్ మూలికలు మరియు ఉత్పత్తులకు సంబంధించిన 31 భారతీయ ప్రమాణాలను వెలువరించింది

న్యూఢిల్లీ, జూన్2:ప్రమాణీకరణ, మార్కింగ్ మరియు నాణ్యత ధృవీకరణ కార్యకలాపాలను అభివృద్ధి చేయడం కోసం నిర్దేశించబడిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీ ఐ ఎస్), భారతదేశం యొక్క జాతీయ ప్రామాణిక సంస్థ. ఆయుష్ రంగంలో ప్రామాణీకరణ కోసం ఒక కొత్త చొరవలో ఒక ముఖ్యమైన అడుగు వేసింది. బీ ఐ ఎస్ ఆయుష్‌కి సంబంధించిన 31 భారతీయ ప్రమాణాలను నోటిఫై చేసింది,

ఇందులో 30 మూలికలు మరియు 1 ఉత్పత్తి (స్టెయిన్‌లెస్ స్టీల్ నేతి పాత్ర) ఉన్నాయి. ఈ ప్రమాణాలు ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రచురించబడ్డాయి. ఆయుష్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడం కోసం బీ ఐ ఎస్ ఒక అదనపు విభాగాన్ని కూడా ఏర్పాటు చేసింది.

ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ చర్యను అభినందిస్తుంది అలాగే ఆయుష్ ప్రమాణాల అభివృద్ధి మరియు అక్రిడిటేషన్/సర్టిఫికేషన్ కోసం బీ ఐ ఎస్ చేసిన ఈ ప్రయత్నం ఉత్పత్తులు సేవల నాణ్యతను నిర్ధారించడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యాన్ని పెంపొందిస్తుందని, తయారీదారులకు విశ్వాసాన్ని అందిస్తుంది, వినియోగదారులకు పనితీరును మెరుగుపరచడం మరియు భద్రతను మెరుగుపరచడం ఖర్చులను తగ్గించడం సరసమైన ధరలకే ఉత్పత్తుల వంటి ప్రయోజనాలను తెస్తుందని విశ్వసిస్తోంది.

ఇటీవల, బీ ఐ ఎస్ ఆయుష్ పై ప్రత్యేక దృష్టి సారించి ఒక అదనపు విభాగాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బీ ఐ ఎస్ భారతదేశంలో దాని బలమైన ప్రామాణీకరణ నిర్మాణానికి పునాదిని నిర్మించింది.

ఈ చర్య ప్రామాణీకరణ ప్రక్రియకు ప్రోత్సాహాన్ని అందించడమే కాకుండా అన్ని స్థాయిలలో ఆయుష్ ఉత్పత్తులు మరియు సేవల నాణ్యతను నిర్ధారించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ లక్ష్యాలకు సహాయపడుతుందని నమ్ముతారు.

ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఎూూ) సహకారంతో అంతర్జాతీయ ప్రమాణాలను రూపొందించడానికి కూడా బీ ఐ ఎస్ చొరవ తీసుకుంది.

బీ ఐ ఎస్ సలహా మేరకు, ఐ ఎన్ ఓ/టీ సీ 215 'హెల్త్ ఇన్ఫర్మేటిక్స్'లో 'సాంప్రదాయ వైద్యం'పై వర్కింగ్ గ్రూప్ (డబ్ల్యూ -10) సృష్టించబడింది. ప్రపంచీకరణ నేపథ్యంలో సాంప్రదాయ వైద్య విధానాల వినియోగం లో ఆయుష్ వ్యవస్థలకు జాతీయ మరియు అంతర్జాతీయ ప్రమాణాల అవసరం అత్యవసరంగా మారింది. ఆయుష్ మంత్రిత్వ శాఖ వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి మరియు జాతీయ మరియు ప్రపంచ స్థాయిలలో వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు మరియు సేవల లభ్యతను నిర్ధారించడానికి శక్తివంతమైన నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి స్థిరంగా కృషి చేస్తోంది.

ఏటీఎల్ టింకర్‌ప్రెన్యూర్ 2023 పేరు నమోదు కోసం అటల్ ఇన్నోవేషన్ మిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్2:నీతి ఆయోగ్ ఆధ్వర్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఎయిమ్), 'ఏటీఎల్ టింకర్‌ప్రెన్యూర్ 2023' కోసం పేరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది, ఎయిమ్ అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ప్రోగ్రాం కింద ఏర్పాటు చేస్తున్న కీలక వేసవి శిక్షణ కార్యక్రమం.

ఏటీఎల్ టింకర్‌ప్రెన్యూర్ కోసం జూన్, జూలైలో 7 వారాల వర్చువల్ శిక్షణ కార్యక్రమం ఉంటుంది. శిబిరం ముగిసే సమయానికి, కీలక డిజిటల్ నైపుణ్యాలు, విధానాలతో సొంతంగా ఆన్‌లైన్ ఆవిష్కరణ రూపొందించేలా విద్యార్థులను ఇది సన్నద్ధం చేస్తుంది. గత శిక్షణ శిబిరంలో 5000కు పైగా బృంద ఆవిష్కరణలు వచ్చాయి. వారిలో తొలి 100 మంది విద్యార్థులు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఇంటర్న్‌షిప్, ఆర్థిక సాయం అవకాశాలను పొందారు.

శిక్షణ శిబిరం అన్ని పాఠశాలల (ఏటీఎల్ ఉన్నా, లేకపోయినా) విద్యార్థుల కోసం తెరిచి ఉంటుంది. ఇందులో పాల్గొన్న విద్యార్థులు ధృవపత్రాలు, ఇంటర్న్‌షిప్‌లు, ఇతర ఆకర్షణీయమైన అవకాశాలను అందుకుంటారు. పేరు నమోదు కోసం చివరి తేదీ 5 జూన్ 2023.

నీతి ఆయోగ్ మెంటార్స్ ఆఫ్ చేంజ్ నుంచి ప్రతి నమోదిత విద్యార్థి బృందానికి మార్గదర్శకత్వం అందుతుంది. ఈ శిబిరం జూన్ 8న ప్రారంభమై జులై 24 వరకు కొనసాగుతుంది. విద్యార్థులు తమ దరఖాస్తులను ఆగస్టు 6వ తేదీలోగా సమర్పించవచ్చు.

నిలదొక్కుకుని వ్యాపారంలో అభివృద్ధి సాధించడానికి వీధి వ్యాపారులకు సహకరిస్తున్న "పీఎం స్వనిధి" శ్రీ హర్దీప్ ఎస్ పూరి



న్యూఢిల్లీ, జూన్2:వీధి వ్యాపారాలు స్వావలంబన సాధించి అభివృద్ధి సాధించడం లక్ష్యంగా ప్రారంభమైన వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర్ నిధి (పీఎం స్వనిధి) విజయవంతంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలు, పెట్రోలియం సహజ వాయువు శాఖ మంత్రి శ్రీ హర్దీప్ ఎస్ పూరి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో "పీఎం స్వనిధి" పథకం అత్యంత వేగంగా అమలు జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. భారతదేశంలో నగరాలు, పట్టణాల్లో వీధి వ్యాపారులకు గౌరవం, స్థిరత్వాన్ని అందించిన "పీఎం స్వనిధి" గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్థిక చేరికలు , డిజిటల్ అక్షరాస్యత సాధించడానికి అవకాశం కలిగించిందని ఆయన పేర్కొన్నారు.

2020 జూన్ 1న ప్రధానమంత్రి స్వనిధి పథకం ప్రారంభమైంది.వీధి వ్యాపారులకు స్వయం ఉపాధి కలిగించి, స్వావలంబన, ఆత్మవిశ్వాసం కల్పించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం "పీఎం స్వనిధి" పథకానికి రూపకల్పన చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూక్ష్మ-రుణ పథకాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పథకంగా "పీఎం స్వనిధి" గుర్తింపు పొందింది. దీనివల్ల ప్రజలకురుణ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.సామాజిక భద్రత కల్పించే అంశంలో "పీఎం స్వనిధి" కీలకంగా మారింది.

ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వనిధి) యోజన ప్రారంభమై మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఓనీఉజం) విజ్ఞాన్ భవన్‌లో ఈరోజు ఇక్కడ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. కోవిడ్ -19 వల్ల వ్యాపారాలు మూతపడి నష్టపోయిన వీధి వ్యాపారులు జీవనోపాధిని పునః ప్రారంభించేందుకు పీఎం స్వనిధి అవకాశం కల్పించింది. వీధి వ్యాపారులను ఆర్థికంగా పురోగతి సాధించడానికి, వీడి వ్యాపారులను ప్రధాన స్రవంతిలో చేర్చడానికి పీఎం స్వనిధి సహకారం అందించింది. కోవిడ్ మహమ్మారి మధ్య ప్రారంభమైన ఈ పథకం దేశవ్యాప్తంగా వీధి వ్యాపారులకు గణనీయమైన సహకారాన్ని అందించింది.

విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా పీఎం స్వనిధి పథకం కింద అమలు చేసిన ముఖ్యమైన కార్యక్రమాలు, సాధించిన విజయాలతో ఒక పుస్తకాన్ని విడుదల చేశారు. దేశవ్యాప్తంగా వీధి వ్యాపారులను ఆదుకోవడానికి, వారి జీవన విధానాన్ని మార్చేందుకు పథకం ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, సంస్కరణలను పుస్తకంలో పొందుపరిచారు. కార్యక్రమంలో గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ జోషి , అదనపు డీజీ (మీడియా) శ్రీ రాజీవ్ జైన్, సంయుక్త కార్యదర్శి, మిషన్ డైరెక్టర్ శ్రీ రాహుల్ కపూర్, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు, డిజిటల్ చెల్లింపుదారులు , ముఖ్య భాగస్వాములు, పీఎం స్వనిధి లబ్ధిదారులు , సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

రుణ దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడానికి,పథకానికి సంబంధించిన వివిధ సమాచారాన్ని వీధి వ్యాపారులకు అందించడానికి అభివృద్ధి చేసిన పీఎం స్వనిధి మొబైల్ యాప్‌ను మంత్రి ప్రారంభించారు. వ్యాపార నమోదు ధృవీకరణ పత్రాన్ని సులువుగా పొందడం కోసం చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ఎంఎస్ఎంఈ సహాయంతో పీఎం స్వనిధి పోర్టల్‌లో వీధి వ్యాపారులవ్యాపార ప్రచారం కోసం 'ఉద్యమ్' రిజిస్ట్రేషన్ మరియు 'ఉద్యమ్ అసిస్ట్' సర్టిఫికేట్ పొందే సదుపాయం కూడా అందుబాటులోకి తెచ్చారు.

పథకాన్ని లక్ష్యాల మేరకు అమలు చేసిన రాష్ట్రాలు, రుణ సంస్థలను సత్కరించారు. వీధి వ్యాపారులకు పెద్ద సంఖ్యలో రుణాలు అందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లను సత్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ లను సన్మానించారు.

పీఎం స్వనిధి లబ్ధిదారులతో కేంద్ర గుణ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హర్దీప్ ఎస్ పూరి మాట్లాడారు. పథకం వల్ల తమకు కలిగిన ప్రయోజనాలను లబ్ధిదారులు మంత్రికి వివరించారు. పథకాన్ని విజయవంతగామ్ అమలు చేయడానికి సహకారం అందించిన కేంద్ర మంత్రిత్వ శాఖలు , రాష్ట్ర ప్రభుత్వాలు, పట్టణ స్థానిక సంస్థలు, రుణ సంస్థలు సంబంధిత వర్గాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పీఎం స్వనిధి పథకం గత మూడేళ్లలో గణనీయమైన మైలురాళ్లను సాధించింది. వీధి వ్యాపారులకు మూడు విడతల్లో మూలధనాన్ని రుణ రూపంలో ఈ పథకం అందిస్తుంది. ఇది భారతదేశం అంతటా 36 లక్షల మంది వీధి వ్యాపారులకు సూక్ష్మ రుణ పరపతి సౌకర్యాన్ని అందించింది. జూన్ 30, 2023 నాటికి 48.5 లక్షల మందికి రుణాలు మంజూరు అయ్యాయి. వీరిలో 46.4 లక్షలకు పైగా వీధి వ్యాపారులకు 5,795 కోట్ల రూపాయల మేరకు రుణాలుగా అందించారు. డిజిటల్ విధానంలో కార్యకలాపాలు నిర్వహించడానికి పీఎం స్వనిధి లబ్ధిదారులకు శిక్షణ ఇవ్వడం పథకంలో కీలకమైన అంశం. వీడి వ్యాపారుల అభివృద్ధి, ఆత్మ గౌరవ సాధన కోసం మంత్రిత్వ శాఖ కృషి సాగిస్తోంది.

రైతులకు అండగా గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చాం.. జగన్

అమరావతి, జూన్2:రైతులకు అండగా నిలిచి గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గుంటూరులో వైఎస్సార్ యంత్ర సేవా మెగా మేళా ప్రారంభించారు సీఎం జగన్. చుట్టుగుంట సెంటర్‌లో రూ. 361.29కోట్ల విలువైన 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్ హార్వెస్టర్లను రైతు గ్రూపులకు సీఎం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పంపిణీ చేశారు. 13,573 ఇతర వ్యవసాయ పనిముట్లను సైతం సీఎం జగన్ పంపిణీ చేశారు. రైతన్నల గ్రూప్‌ల ఖాతాల్లో రూ.125.48 కోట్ల సబ్సిడీ జమ చేశారు.

అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ రైతన్నకు అండగా వైఎస్సార్ యంత్ర సేవా పథకం ఉందన్నారు. ప్రతీ ఆర్బీకే పరిధిలో తక్కువ ధరకు యంత్ర పనిముట్లు అందజేస్తున్నామన్నారు. ప్రతీ ఆర్బీకేలో అందుబాటులోకి రైతులకు కావాల్సిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు ఉన్నాయన్నారు. ఆర్బీకే పరిధిలోని రైతన్నలకు వ్యవసాయ పనిముట్లు అందించామన్నారు. ఇప్పటికే 6,525 ఆర్బీకే, 391 క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీలు ఏర్పాటయ్యాయన్నారు. రైతు గ్రూపులకు కొత్తగా రూ.361.29కోట్ల విలువైన ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్లను అందించామన్నారు. ప్రతీ ఆర్బీకే సెంటర్‌లో యంత్రాలకు రూ.15లక్షలు కేటాయించామన్నారు. ప్రతీ ఆర్బీకే సెంటర్‌లో రైతులకు కావాల్సిన ట్రాక్టర్లు, ఏమి అవసరమో వారినే అడిగి అందజేస్తామన్నారు. అందులో భాగంగానే వైఎస్సార్ యంత్ర సేవ యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. అక్టోబర్‌లో 7లక్షల మందికి లబ్ధి కలిగేలా యంత్రాలు అందిస్తామన్నారు. రైతులందరికీ మంచి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మహా కుంభాభిషేకంలో స్వరూపానందేంద్ర సరస్వతి

అమరావతి, జూన్2:ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేకం ప్రత్యేక పూజలు గురువారం ప్రారంభమయ్యాయి. మంగళ వాయిద్యములు, వేద పారాయణ, గోపూజ, గురు పూజ, అంతరాలయ మూల గణపతికి విశేష అర్చన, వాస్తు పూజ శాస్త్రవేత్తంగా నిర్వహించారు. మూడవ తేదీన మహా కుంభాభిషేకం సందర్భంగా విశాఖ శారద పీఠాధిశ్వరులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆలయానికి రావడం జరిగింది. ప్రారంభ పూజలు స్వాత్మానందేంద్ర సరస్వతి చేతుల మీదుగా జరిగాయి. పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినం తాలూకు 350వ సంవత్సర ఘట్టం

న్యూఢిల్లీ, జూన్2:ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగిన రోజు కు 350 వ సంవత్సరం పూర్తి అయిన సందర్భాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో సందేశం మాధ్యం ద్వారా ప్రసంగించారు.

సభ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కాలం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినం రావడం ప్రతి ఒక్కరి లో సరిక్రొత్తదైనటువంటి చేతనత్వాన్ని మరియు క్రొత్త శక్తి ని తీసుకు వచ్చిందన్నారు. మూడు వందల యాభై సంవత్సరాల చరిత్ర కాలం లో ఛత్రవతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం ఒక విశిష్టమైనటువంటి అధ్యాయం, మరి వారి స్వపరిపాలన, సుపరిపాలన మరియు సమృద్ధిల కు సంబంధించిన గొప్ప గాథలు ఈనాటి కి కూడాను అందరి కి ప్రేరణ ను ఇస్తున్నాయి అని ఆయన అన్నారు. "దేశ సంక్షేమం, ప్రజా సంక్షేమం అనేవి శివాజీ మహారాజ్ పాలన లో మౌలికాంశాలు గా ఉన్నాయి" అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. స్వరాజ్యం వచ్చాక ఒకటో రాజధాని లోని రాయ్ గఢ్ కోట ప్రాంగణం లో ఒక భవ్యమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, మరి ఆ రోజు ను మహారాష్ట్ర అంతటా ఒక ఉత్సవం వలె జరుపుకొంటూ ఉంటారు అని ఆయన వివరించారు. మహారాష్ట్ర లో ఈ తరహా కార్యక్రమాల ను ఏడాది పొడవునా నిర్వహించడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి వెల్లడించారు. ఈ దిశ లో పథక రచన చేసినందుకు మరియు కార్యాచరణ కు నడుం కట్టి కట్టినందుకు మహారాష్ట్ర ప్రభుత్వాని కి ఆయన అభినందనల ను తెలియ జేశారు.

మూడు వందల యాభై సంవత్సరాల కిందట ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగిన సందర్భం లో ఆ వేడుక లో స్వరాజ్యం యొక్క స్ఫూర్తి, మరియు జాతీయ వాదం యొక్క భావన కలగలసి పోయాయి అని ప్రధాన మంత్రి అన్నారు. శివాజీ మహారాజ్ భారతదేశం యొక్క ఏకత్వాన్ని మరియు అఖండత్వాన్ని పరిరక్షించడాని కి ఎనలేని ప్రాముఖ్యాన్ని కట్టబెట్టారు అని ఆయన అన్నారు. ఈ రోజు న ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆలోచన లు 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' యొక్క దృష్టి కోణం లో ప్రతిబింబించడాన్ని గమనించవచ్చు అని ప్రధాన మంత్రి అన్నారు.

పౌరుల ను ప్రేరితుల ను చేయడం మరియు వారి లో నమ్మకాన్ని కలిగించడం అనేవి నాయకుల బాధ్యత లు అని ప్రధాన మంత్రి నొక్కి పలుకుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ కాలం లో దేశం లో నెలకొన్న ఆత్మవిశ్వాసం స్థాయిల ను ఇట్టే ఊహించవచ్చును అన్నారు. వందల సంవత్సరాల తరబడి దాస్యం లో మగ్గినందువల్ల పౌరుల లో ఆత్మవిశ్వాసం అడుగంటిపోయింది ఆ కాలం లో ఆక్రమణదారుల దండయాత్ర లు మరియు పీడన ల కారణం గా, దానితో పాటు మరో ప్రక్కన పేదరికం సమాజాన్ని బలహీనపరచాయి అని ఆయన ప్రస్తావించారు. "మన సాంస్కృతిక కేంద్రాల పై దాడుల ను జరిపి ప్రజల మనోబలం వీగిపోయేటట్టు చేసే ప్రయత్నం జరిగింది" అని ప్రధాన మంత్రి అన్నారు. కాగా, ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆక్రమణదారుల కు ఎదురొడ్డి పోరాడడం ఒక్కటే కాకుండా, స్వపరిపాలన అనేది సంభవమే అనేటటువంటి ఒక నమ్మకాన్ని కూడా ప్రజల లో పాదుగొల్పారు అని ప్రధాన మంత్రి వివరించారు. "బానిస మనస్తత్వాన్ని శివాజీ మహారాజ్ సమాప్తం చేసి ప్రజల ను దేశ నిర్మాణం కోసం ప్రేరితుల ను చేశారు" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

చరిత్ర లో ఎందరో పాలకులు సైన్యం లో పైచేయి ని సాధించారు అని పేరు పడిన వారు ఉన్నారు, అయితే వారి లో పాలన పరమైన దక్షత బలహీనం గా ఉండింది, అదే విధం గా ఎంతో మంది పాలకులు పరిపాలన లో అందెవేసిన చేయి గా పేరు తెచ్చుకొన్నప్పటికీ సైనిక పరం గా వారి నాయకత్వం బలహీనం గా ఉండింది అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఏమైనా ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క వ్యక్తిత్వం అమోఘమైంది, ఎందుకంటే ఆయన 'స్వరాజ్యం' తోపాటు 'సురాజ్యాన్ని' స్థాపించారు అని ప్రధాన మంత్రి అన్నారు. శివాజీ మహారాజ్ ఎంతో చిన్న వయస్సు లోనే శత్రువుల ను పరాజయం పాలు చేసి, విజయాల తో తన సైనిక నాయకత్వాన్ని నిరూపించుకొన్నారు, మరో ప్రక్క ఒక రాజు గా ప్రజా పాలన లో సంస్కరణల ను అమలు చేసి సువరిపాలన ఎలా ఉండాలో చూపెట్టారు అని ప్రధాన మంత్రి ప్రముఖం గా పేర్కొన్నారు. ఆక్రమణదారుల బారి నుండి శివాజీ మహారాజ్ తన రాజ్యాన్ని మరియు సంస్కృతి ని రక్షించుకొంటూనే, దేశ నిర్మాణం తాలూకు ఒక సంపూర్ణమైనటువంటి దృష్టికోణాన్ని కూడా ఆవిష్కరించారన్నారు. "ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆయన దృష్టి కోణం రీత్యా చరిత్ర లో ఇతర వీరుల కంటే పూర్తి గా భిన్నమైనటువంటి వారు" అని ప్రధాన మంత్రి అన్నారు. శివాజీ మహారాజ్ పాలన తాలూకు ప్రజా సంక్షేమ స్వభావాన్ని ప్రధాన మంత్రి నొక్కి చెప్పూ, అది ప్రజలు ఆత్మ గౌరవం తో నివసించేందుకు బరోసా ను కల్పించిందన్నారు. దీనితో పాటు, స్వరాజ్, ధర్మం, సంస్కృతి మరియు వారసత్వాల ను దెబ్బతీయాలని చూసేటటువంటి వారి కి ఒక బలమైన సందేశాన్ని కూడా ఇచ్చారు, ఇది ప్రజల లో విశ్వాసాన్ని ప్రోది చేసి ఆత్మ నిర్భరత తాలూకు స్ఫూర్తి ని వ్యాప్తి లోకి తెచ్చింది అని ప్రధాన మంత్రి అన్నారు. అంతేకాకుండా, ఇది దేశ ప్రజల కు గల గౌరవాన్ని వర్ధిల్ల జేసింది అని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కావచ్చు, మహిళల సశక్తీకరణ కావచ్చు, లేదా పాలన ను సామాన్య మానవుని చెంత కు తీసుకు పోవడం కావచ్చు.. శివాజీ మహారాజ్ అనుసరించిన పాలన వ్యవస్థ మరియు ఆయన విధానాలు ఈ రోజు కు కూడాను సమాన స్థాయి లో ప్రాసంగికమైనవి గా ఉన్నాయి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క వ్యక్తిత్వం లోని అనేక అంశాలు ఏదో ఒక విధం గా వర్తమానం లో మన మీద ప్రభావాన్ని ప్రసరిస్తున్నాయి అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశం యొక్క సముద్ర సంబంధి శక్తియుక్తుల ను గుర్తించడం, నౌకాదళం విస్తరణ కు పూనుకోవడం మరియు ఆయన యొక్క నిర్వహణ సంబంధి దక్షత లు ప్రస్తుతం అందరికీ ప్రేరణ ను అందిస్తున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. ఆయన నిర్మించిన కోట లు మహా సముద్రం మధ్య లో తీవ్రమైనటువంటి అలల ఆటు పోటుల కు ఎదురీది ఇప్పటికీ సగర్వం గా నిలచి ఉండడాన్ని ప్రధాన మంత్రి తన ప్రస్తావించారు. ఆయన సామ్రాజ్య విస్తరణ ను గురించి కూడా ప్రధాన మంత్రి వివరిస్తూ, ఆయన సముద్ర తీర ప్రాంతం మొదలుకొని పర్వతాల వరకు కోటల ను నిర్మిస్తూ వచ్చారు అన్నారు. ఆ కాలం లో జల నిర్వహణ సంబంధి ఏర్పాటులు నిపుణుల నే సంభ్రమం లో ముంచెత్తాయి అని ప్రధాన మంత్రి చెప్పారు. శివాజీ మహారాజ్ నుండి అందిన ప్రేరణ ను గురించి ప్రధాన మంత్రి చెప్తూ, భారతదేశం కిందటి ఏడాది లో నౌకాదళాన్ని దాస్యం తాలూకు చిహ్నం బారి నుండి బయటకు తీసుకు వచ్చిందని, భారతదేశం నావికాదళాని కి అస్తిత్వం గా ఉంటూ వచ్చిన బ్రిటిషు హయాము కు చెందిన ధ్వజాన్ని తొలగించి శివాజీ మహారాజ్ యొక్క ప్రతీక ను ప్రవేశ పెట్టడం జరిగింది అని వివరించారు. "ప్రస్తుతం ఈ ధ్వజం సముద్రం లో మరియు గగన తలం లో 'న్యూ ఇండియా' యొక్క స్వాభిమానాని కి ఒక ప్రతీక గా ఉంది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

"ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క ధైర్యం, సాహసం, ఆలోచన లు మరియు న్యాయం అనేవి అనేక తరాల కు ప్రేరణ గా నిలచాయి. ఆయన సాహసిక కార్యశైలి, వ్యూహాత్మకమైనటువంటి కౌశలం మరియు శాంతిపూర్ణమైనటువంటి రాజకీయ వ్యవస్థ ఈ నాటికీ మనకు ఒక ప్రేరణ గా ఉన్నాయి" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించే సందర్భం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క విధానాలు ప్రపంచం లో అనేక దేశాల లో చర్చనీయాంశం గా ఉన్నాయని, ఆ విధానాల పై పరిశోధన జరుగుతూ ఉండడం గర్వకారణమన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క విగ్రహాన్ని ఒక నెల రోజుల క్రితం మారిషస్ లో నెలకొల్పారని కూడా శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావించారు. "ఆజాదీ కా అమృత్ కాల్ సందర్భం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకాని కి 350 సంవత్సరాలు పూర్తి కావడం అనేది ఒక స్ఫూర్తిదాయకమైనటువంటి ఘట్టం గా ఉంది. ఎన్నో సంవత్సరాలు గడచిన తరువాత సైతం ఆయన నెలకొల్పిన విలువ లు మనకు మార్గదర్శనం చేస్తున్నాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. రాబోయే 25 సంవత్సరాల అమృత కాలం తాలూకు యాత్ర ను ఈ విలువ ల ఆధారం గా ముగించుకోవలసిన అవసరం ఉంది అని పేర్కొంటూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. "ఈ యాత్ర ఛత్రపతి శివాజీ మహారాజ్ కలలు కన్న భారతదేశాన్ని నిర్మించడాని కి జరిపే యాత్ర అవుతుంది, స్వరాజ్యం, సుపరిపాలన మరియు ఆత్మనిర్భరత ల తో కూడిన ఈ ప్రస్థానం అభివృద్ధి చెందిన భారతదేశం సాగించే యాత్ర అవుతుంది" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

గోబర్ ధన్ కోసం ఏకీకృత నమోదు పోర్టల్ ప్రారంభించిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్రసింగ్ షేఖావత్

న్యూఢిల్లీ, జూన్2: గోబర్ ధన్ కోసం ఏకీకృత నమోదు పోర్టల్ ను కేంద్ర జలశక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్రసింగ్ షేఖావత్ ప్రారంభించారు.

దేశవ్యాప్తంగా బయో గ్యాస్/ సిబిజి రంగంలో ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడి ఉ భాగస్వామ్యం మరియు క్రమబద్ధం చేసే ప్రక్రియను మదింపు చేసే ఏక కేంద్ర భండారంగా ఈ పోర్టల్ పనిచేస్తుంది. అన్నిటికి మించి ముఖంగా ఇండియాలో సిబిజి/ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియను క్రమబద్ధం చేస్తుంది

ఇండియాలో బయోగ్యాస్/సిబిజి/ బయో సి ఎన్ జి ప్లాంటు ఏర్పాటు చేయతలపెట్టిన ఏ ప్రభుత్వం, సహకార లేక ప్రైవేటు సంస్థ అయినా గురువారం ప్రారంభించిన పోర్టల్ లో నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ నంబరు పొందాలి. ఈ రిజిస్ట్రేషన్ నంబరు సహాయంతో వివిధ మంత్రిత్వాలు / ప్రభుత్వ శాఖల నుంచి బహునంఖ్యలో ప్రయోజనాలను, మద్దతును పొందవచ్చు. అందువల్ల రాష్ట్రాలు తమ పరిధిలోని సిబిజి / బయోగ్యాస్ ప్లాంట్ల ఆపరేటర్లు నమోదు చేసుకొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మరియు భవిష్యత్తులో అందించబోయే మద్దతును పొందేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రాలకు సలహా ఇచ్చారు.

సెంద్రీయ జీవ-వ్యవసాయ వనరుల ధన్ (గోబర్ ధన్)ను ఉద్రిక్తపరచడానికి భారత ప్రభుత్వ చేస్తున్న కీలకమైన ఈ ఉపక్రమం సంపూర్ణ ప్రభుత్వ గమనమార్గం మరియు 'వ్యర్థం నుంచి సంపద' సృష్టి దిశలో వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం లక్ష్యం.

బయోగ్యాస్ /సిబిజి ప్లాంట్ల / బయో - సి ఎన్ జి ప్లాంట్లు ఏర్పాటు కోసం బలిష్టమైన పర్యావరణవ్యవస్థను నిర్మించడం లక్ష్యం. తద్వారా సహనీయ ఆర్థిక వృద్ధిని మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించాలన్నది ప్రభుత్వ భావన.

గోబర్ ధన్ కు జలశక్తి మంత్రిత్వానికి చెందిన తాగునీటి మరియు పారిశుద్ధ్య శాఖ (డిడిడబ్ల్యుఎస్) ఈ పోర్టల్ అభివృద్ధి చేసింది. https://gobardhan.co.inలో సందర్శించవచ్చు.

అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు / ప్రిన్సిపల్ సెక్రెటరీలు (గ్రామీణ పారిశుద్ధ్యానికి ఇన్ ఛార్జీలుగా ఉన్నవారు) మరియు కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వాలు మరియు శాఖల ప్రతినిధులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికిచక్షుష రీతిలో హాజరయ్యారు.

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షేఖావత్ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ ఏకీకృత పోర్టల్ సహకార ఫెడరలిజానికి చక్కని ఉదాహరణ అని, ఎందుకంటే ఈ కార్యక్రమంలో భాగస్వామ్య పక్షాలైన కేంద్ర మంత్రిత్వాలు, కేంద్ర మరియు రాష్ట్రాలకు చెందిన అన్ని సంబంధిత శాఖలు పోర్టల్ అభివృద్ధి మరియు వెహరింపులో కలసికట్టుగా పనిచేశాయని ఆయన అన్నారు. "మన దార్శనిక ప్రధానమంత్రి 'వ్యర్థం నుంచి సంపద' సృష్టి అనే భాధ్యతను అప్పగించారు. ఆ ప్రేరణతో గోబర్ ధన్ కార్యక్రమానికి ఉపక్రమించాము

650కి పైగా గోబర్ ధన్ ప్లాంటులు మరియు ఇప్పుడు ప్రారంభిస్తున్న పోర్టల్ ద్వారా 'వ్యర్థం నుంచి సంపద' సృష్టి యాత్రలో ఆవశ్యకమైన విజయాన్ని సాధించాము" అని మంత్రి తెలిపారు. పోర్టల్ ద్వారా వ్యాపారం సులభ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షిస్తుందన్నారు. ఈ రోజు ఇక్కడ హాజరైన మనందరం గోబర్ ధన్ కార్యక్రమంలో సత్వర రీతిలో 'గతి ఔర్ ప్రగతి' సాధించడానికి కలసికట్టుగా/సంయుక్తంగా పనిచేయాలి" అని ఆయన అన్నారు. చివరగా పోర్టల్ అభివృద్ధి చేసిన అధికారులను, భాగస్వామ్య పక్షాలను మంత్రి అభినందించారు.

అన్ని భాగస్వామ్య మంత్రిత్వాల సమాలోచన ప్రక్రియ ఫలితమే ఈ పోర్టల్ అని ఈ సందర్భంగా మాట్లాడిన తాగునీటి మరియు పారిశుద్ధ్య శాఖ కార్యదర్శి విని మహాజన్ అన్నారు. స్వయంగా చూడటానికి వీలుగా పోర్టల్ ను అన్ని రాష్ట్రాలకు, మంత్రిత్వాలకు, శాఖలకు అందుబాటులోకి తెచ్చి (డ్రై రన్) నడిపి చూశామని, పరీక్షించి చూశామని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గోబర్ ధన్ మరియు ప్రతిపాదిత ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారాన్ని ఈ పోర్టల్ అందిస్తుందని అన్నారు. ఈ రంగానికి చెందిన పెట్టుబడిదారులకు మరియు పారిశ్రామికవేత్తలకు ఇది విలువైన సాధనమని అన్నారు.

తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చందర్ రామగుండం నియోజకవర్గంలో దశాబ్ది ప్రగతి యాత్రను ఓసిపి-5 ఆవరణలోని ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేసారు. అనంతరం ప్రధాన చౌరస్తా, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగురవేసారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతానికి ప్రతి అంశంలో తీరని అన్యాయం జరిగిందని.. ఆకలి చావులతో తెలంగాణ ఊగిసలాడిందని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సేవే పరమావధిగా అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేసి.. పగడ్బందీగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్నారని రామగుండం ఎమ్మెల్యే అన్నారు. సీఎం కేసీఆర్ పాలన ప్రజలకు శ్రీరామరక్షయని ఎమ్మెల్యే అభివర్ణించారు. ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర మేయర్ అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక రావు, టి.బి.జి.కె.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు మూల విజయ రెడ్డి మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్, దొంత శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కొమ్ము వేణుగోపాల్, కన్నూరి సతీష్ కుమార్, కల్వచర్ల కృష్ణవేణి, కో ఆప్షన్ మెంబర్ వంగ శ్రీనివాస్ గౌడ్, చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు శంకర్ గౌడ్, రవి, మారుతి, జెవి రాజు, దామె?దర్, కలువల సంజీవ్, నడిపెల్లి మురళీధర్ రావు, బొడ్డు రవీందర్, గుంపుల ఓదెలు, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్,

ఖైసాలో జాతీయ జండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

ఆదిలాబాద్. జూన్ 2:ఎందరో మంది ఉద్యమకారుల త్యాగ ఫలితాలతో ఏర్పడిన స్వరాష్ట్రం సిద్ధించడంతోనే దేశంలో ఎక్కలేని విధంగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఖైసా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతో మంది త్యాగ ధనుల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు వారి త్యాగాలను ఎప్పుడు కూడా స్మరించుకుంటారని పేర్కొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేస్తేనే సంక్షేమ పథకాలు పొందవచ్చునని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రేపు నిర్మల్ లో జరిగే సీఎం బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఖైసా డివిజన్లో దశాబ్ది ఉత్సవాలు 21 రోజులపాటు గ్రామీణ ప్రాంతనీ మొదలుకొని పట్టణ ప్రాంతాల్లో సైతం కనుల పండుగగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలనిఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

దేశానికే తెలంగాణ మార్గదర్శి - హరీష్ రావు

సిద్దిపేట,జూన్ 2: పద్నాలుగేళ్ల పోరాటం, తొమ్మిదేళ్ల సంకల్పంతో నేడు తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిగా నిలిచిందని మంత్రి హరీష్ రావు అన్నారు?. తెలంగాణ దశబ్ది ఉత్సవాల సందర్భంగా ఆయన సిద్దిపేటలోని డిగ్రీ కళాశాల మైదానంలో జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి హరీష్ రావు.. జయజయహే తెలంగాణ.. జననీ జయకేతనం అంటూ తొమ్మిది సంవత్సరాల ప్రగతి యాత్రను పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని అన్నారు. ఇది మనమంతా గర్వపడాల్సిన సందర్భమని వ్యాఖ్యానించారు.

మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశానికే దశా, దిశా నిర్దేశించేలా ఉన్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ దీక్షాదక్షతలో మన రాష్ట్రం ముందడుగు వేస్తున్నదని.. సిద్దిపేట జిల్లా సైతం ఎన్నో కీర్తికిరీటాలను సొంతం చేసుకుందని చెప్పుకొచ్చారు. తొమ్మిదేళ్ల క్రితం నాటి అచేతనావస్థలు? ఇప్పటి అద్భుతమైన స్థితిగతులను మననం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. పసి రాష్ట్రంగా అవతరించిన తెలంగాణలో తొమ్మిదేళ్లలోనే నూరేళ్ల అభివృద్ధిని సాకారం చేసుకున్నామని చెప్పడం గర్వంగా ఉందన్నారు మంత్రి.

ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ.. ఎమ్మెల్యే దివాకర్ రావు

ఆదిలాబాద్. జూన్ 2:ఎందరో వీరుల త్యాగాల ఫలితంగ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హమాలివాడలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథులుగా మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యతో కలిసి పాల్గొన్నారు. మొదట రైల్వే గేట్ దగ్గర తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముందుగా మంచిర్యాల నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి గొంతెత్తి నినాదించినారు అన్నారు.

ఈ నమయంలోనే 2001 ఏప్రిల్, 21న ముఖ్యమంత్రి కేసీఆర్ డిప్యూటీ స్పీకర్ పదవికి రాజినామచేసి మలిదశ తెలంగాణ ఉద్యమానికి అంకురార్పణ చేసారని అన్నారు. తెలంగాణ ప్రజల హృదయాలు ఆనందం, గర్వింతో నింపుకున్న నందర్భం ఇదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణా ప్రజలు గర్వించే క్షణం అన్నారు.

ఆవిర్భావ దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో అన్ని వర్గాల వారు పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది యువకులు, విద్యార్థులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమ అమరవీరులకి వారి అంకితభావానికి హృదయపూర్వకంగా నివాళులు అర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఎర్రం తిరుపతి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోగుల రవీందర్ రెడ్డి,14 వ వార్డు కౌన్సిలర్ పోరెడ్డి రాజు, 15 వ వార్డు కౌన్సిలర్ శ్రీరాముల సుజాత-మల్లేష్, 5 వ వార్డు కౌన్సిలర్ సుధమల్ల హరికృష్ణ, 32 వ వార్డు కౌన్సిలర్ గాదె సత్యం కో-ఆప్షన్ సభ్యులు జాఫర్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్ బగ్గని రవి తదితరులు పాల్గొన్నారు.

కొమరోస్‌లోని పోర్ట్ అంజివాన్‌ను సందర్శించిన ఐఎన్ఎస్ త్రిశూల్

న్యూఢిల్లీ, జూన్2:భారతీయ నావికాదళ సుదూర విస్తరణలో భాగంగా, ఐఎన్ఎస్ త్రిశూల్ 31మే నుంచి 02 జూన్ 2023వరకు కొమరోస్ లోని పోర్ట్ అంజొవాన్‌ను సందర్శించింది. నౌక 31 మే 2023న అంజొవాన్ ద్వీపంలో లంగరు వేయగా, పౌర-సైనిక నాయకత్వం ఆహ్వానం పలికింది. పర్యటనలో భాగంగా, కమాండింగ్ అధికారి కెప్టెన్ కపిల్ కౌశిక్, అంజొవాన్ లోని ప్రభుత్వ సీనియర్ అధికారులను కలుసుకున్నారు. ఓడ రేవులో నౌక ఉన్న సమయంలో కొమరోస్ సాయుధ దళాలు, కొమరోస్ కోస్ట్‌గార్డ్ , క్రీడా స్థావరాలలో వృత్తిపరమైన సంభాషణలు, కొమరోస్ రక్షణ దళాలతో ఉమ్మడి యోగా సెషన్‌ను చేపట్టారు.

కొమరోస్ కోస్ట్‌గార్డ్ సిబ్బంది కోసం ఒబిఎంల నిర్వహణపై శిక్షణా వర్క్‌షాప్‌ను నిర్వహించారు. దానితో పాటుగా కమ్యూనికేషన్ పరికరాల మరమ్మత్తులలో, పోర్ట్ కంట్రోల్ వద్ద నావిగేషన్ రాడార్ డిస్‌ప్లే ఏర్పాటు లోనూ కొమొరియన్ కోస్ట్‌గార్డ్‌కు ఓడ తోడ్పాటునందించింది.

అంజొవాన్ స్థానిక ప్రజల కోసం వైద్య శిబిరాన్ని కూడా నౌక నిర్వహించింది. దాదాపు 500మంది ఈ శిబిరం నుంచి లబ్ధిపొందారు. సాధారణ ఆరోగ్య పరీక్షలు మాత్రమే కాకుండా ఆప్తాల్మిక్ (నేత్ర) కార్డియోవాస్క్యులార్ (హృదయ సంబంధ), ఇఎన్‌టి (ముక్కు, చెవి)కి సంబంధించిన పరీక్షలను కూడా నిర్వహించారు. ఇందుకు అదనంగా, కొమరోస్ రక్ష సిబ్బందికి బిఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సేవింగ్ - ప్రాథమిక ప్రాణ రక్షణ)లో శిక్షణను కూడా చేపట్టారు.

భారతదేశం పొరుగున ఉన్న ప్రాంతీయ నావికాదళాలతో సముద్ర తీర భద్రతా సహకారాన్ని బలోపేతం చేసి, ద్వైపాక్షిక సంబంధాలను పెంచుకోవాలన్న భారత్ నిబద్ధతకు అంజొవాన్ పోర్టు సందర్శన ప్రతిబింబిస్తుంది.

జగన్ సర్కార్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: జగన్ సర్కార్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జీవో 115పై ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీం సమర్థించింది. వైజాగ్ వ్యాపారవేత్త కాట్రగడ్డ లలితేశ్ కుమార్‌కు మర్రిపాలెంలో 17135 చదరపు మీటర్ల భూమిని వెనక్కి తీసుకుంటూ జీవో 115ని ఏపీ ప్రభుత్వం జారీ చేసింది. జీవో 115ని సవాల్ చేస్తూ లలితేశ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా... జీవో 115ని కొట్టివేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ మొదట తీర్పును వెల్లడించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సీజేఐ పీకే మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం సమర్థించింది. దీంతో హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీంలో సవాల్ చేసింది. దీనిపై ఈరోజు (శుక్రవారం) న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. జీవో 115ను కొట్టివేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీం కోర్టు సమర్థించింది. కాట్రగడ్డ లలితేశ్ కుమార్‌కు కేటాయించిన స్థలాన్ని వెనక్కు తీసుకోవాలనుకున్న ఏపీ ప్రభుత్వం నిర్ణయం సరికాదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. మీరే స్థలాన్ని కేటాయించి మళ్లీ మీరే వెనక్కి తీసుకుంటారా? అంటూ ఏపీ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది.

తిరుపతిలో వైభవంగా గోవిందుడి రథోత్సవం

తిరుపతి, జూన్2:తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీరోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. భక్తులు గోవిందనామస్మరణతో రథాన్ని లాగారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనాన్ని నిర్వహించారు.

రాత్రి 7 నుంచి 9 గంటల వరకు అశ్వ వాహనంపై ఊరేగనున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణ భట్టర్ ఏపీ శ్రీనివాస దీక్షితులు, జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్ఏసీఏవో బాలాజీ, సీఈ నాగేశ్వరరావు, డిప్యూటీ ఈవో శాంతి, తదితరులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై నరసింహస్వామి అలంకారంలో దర్శనం

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు శుక్రవారం స్వామివారు శ్రీ నరసింహస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవలో డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ వాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు

టీటీడీ ట్రస్టులకు రూ.7.64 లక్షలు విరాళం

రష్యాకు చెందిన అచ్యుత మాధవ దాసు అనే భక్తుడు టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న వివిధ ట్రస్టులకు గురువారం రూ.7 లక్షల 64 వేలు విరాళంగా అందించారు. దాత తరపున ఆయన స్నేహితుడు కృష్ణ కన్నయ్య దాస్ టీటీడీ పరిపాలన భవనంలో ఈవో ఎవి ధర్మారెడ్డికి విరాళం డీడీలను అందజేశారు.ఇందులో ఎస్వీబీసీ ట్రస్ట్‌కు రూ. లక్ష 64 వేలు, ఎస్వీ అన్నప్రసాదం, గోసంరక్షణ, ప్రాణదాన, విద్యాదాన, వేద పారాయణ ట్రస్టు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంలకు రూ.లక్ష చొప్పున విరాళం అందించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం వాయిదా

మెదక్, జూన్2: (నేటినిజం ప్రతినిధి):రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జూన్ మాసం మొత్తం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్రం 9 వసంతాలు పూర్తి చేసుకొని 10 వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా ఈ నెల 2 నుండి 22 వరకు ప్రతి రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో అధికారులందరూ ఇట్టి ఉత్సవాలను విజయవంతంలో పాల్గొంటున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశామని ఆయన తెలిపారు. తిరిగి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే తేదీని పత్రికా ముఖంగా ప్రకటిస్తామని, ప్రజలు గమనించవలసినదిగా ఆయన కోరారు.

ఎన్ని విమర్శలు చేసినా అభివృద్ధిని ఆపలేరు.. స్పీకర్ పోచారం

నిజామాబాద్, జూన్2:ఎన్ని విమర్శలు చేసినా జరుగుతున్న అభివృద్ధిని ఎవరు ఆపలేరని శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన అనంతరం.. ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో నిరుపేదల ప్రజల బతుకుల్లో వెలుగు నింపడమే కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో కేవలం మూడు సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశారని ఆయన అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమాలతో సాధించిన తెలంగాణ రాష్ట్రం వంతుల వారిగా సాగునీరు, తాగునీరు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి నిరుపేద వర్గాల ప్రజలకు అవసరమున్న పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్న కేసీఆర్ కే దక్కిందన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దేశంలోని 20 ఉత్తమ గ్రామపంచాయతీలో 19 తెలంగాణ రాష్ట్రానికి చెందినవి కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. కానీ కొంతమంది పని కట్టుకొని విమర్శలు చేయడం ఓర్వలేక మతిలేక కొంతమంది పిచ్చిపిచ్చిగా మాట్లాడుకుంటున్నారని విమర్శించారు. వారి విమర్శలు పట్టించుకోకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని వివరించారు. కామరెడ్డి జిల్లాలలో గత 9 ఏళ్ల లో సంక్షేమ సంఘం కోసం 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని వివరించారు. జిల్లాలో 1,69,000 మందికి పెన్షన్ అందుతున్నాయని అన్నారు. డబల్ బెడ్ రూమ్ పథకం ఖర్చు,శ్రమతో కూడుకున్నప్పటికీ అవసరమైన పేదలకు మందు చేయడానికి కృషి చేశామని అన్నారు. దేశంలో అత్యధిక మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని వివరించారు. నూరు శాతం సబ్సిడీతో చేప విత్తనాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజుల సురేందర్, జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, జడ్పీ చైర్మన్ దఫెదార్ శోభ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ వెంకటేష్ దోత్రీ, జిల్లా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

బహ్రెయిన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది వేడుకలు..

న్యూఢిల్లీ, జూన్2:బహ్రెయిన్‌లో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నారై బీఆర్ఎస్ సెల్ ఉపాధ్యక్షులు వెంకటేష్ బొలిశెట్టి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముందుగా అమరవీరులను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కేకును కట్ చేసి ఆనందోత్సాలతో తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్నారై బీఆర్ఎస్ సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేష్ బొలిశెట్టి మాట్లాడుతూ.. బహ్రెయిన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవాలు జరుపుకుంటున్నందుకు చాల సంతోషంగా వుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనువులు బాసిన ఎందరో మహనీయుల త్యాగఫలం, కేసీఆర్ సారథ్యంతో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

స్వరాష్ట్రం సిద్ధించాక తొమ్మిదేండ్లలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే ముందంజలో ఉన్నదని, ఇదంతా సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమైందని అన్నారు.

తెలంగాణలో వెలుగు జిలుగులతో విరాజిల్లుతోంది. ఇది తెలంగాణ పునర్నిర్మాణం. నాడు పరాయి పాలనలో బీడు భూములు, ఎండిన చెరువులు, తాగు నీటి కష్టాలు, కరెంట్ షాక్‌లతో రైతులు చనిపోయారు. నేడు 24 గంటల కరెంట్‌తో రైతులు కంటి నిండా నిద్ర పోతున్నారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి. అనేక అవార్డులు సొంతం చేసుకుంటున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు అభివృద్ధిలో దేశంలోనే నంబర్ వన్ స్థాయిలో ముందున్నాం అని తెలిపారు.

దేశంలో బీజేపీ పతనం ప్రారంభమైందని స్పష్టం చేశారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయమే ఇందుకు నిదర్శనమని తేల్చిచెప్పారు. రానున్న రోజుల్లో దేశ ప్రజలు బీజేపీకి గుణపాఠం చెప్పేందుకు యావత్ భారతావని సన్నద్ధం అవుతున్నదని పేర్కొన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధిని దేశ ప్రజలు గమనిస్తున్నారని, వారు కూడా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని, మూడోసారి కూడా కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.

సీఎం కేసీఆర్ నాయకత్వమే దేశానికి శ్రీరామ రక్ష అని ప్రధాన కార్యదర్శి పుప్పాల బద్రి, మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్ మాట్లాడుతూ.. రైతులు, పేదలు రెండు కండ్లగా పరిపాలన సాగిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షం చేశారని కొనియాడారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. కేసీఆర్ దార్శనిక పాలన వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలిచిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ దార్శనిక మాడలను యావత్తు దేశం కోరుకుంటున్నదని చెప్పారు. కేసీఆర్ పాలన, పార్టీ విధానాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో పని చేయటానికి దేశ ప్రజలు ముందుకు వస్తున్నారు.

ఈ కార్యక్రమములో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేష్ బొలిశెట్టి, ప్రధాన కార్యదర్శి పుప్పాల బద్రి, మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్, కార్యదర్శులు సంగేపోలు దేవన్న, ఉత్కం కిరణ్ గౌడ్, కొత్తూరు సాయన్న, బొలిశెట్టి ప్రవీణ్, చంద్రశేఖర్, కాశిమ్, రవి కుమార్ ,అన్నారం శ్రీ కుమార్ పాల్గొన్నారు.

సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారు

- చార్మినార్ కాంగ్రెస్ ఇంచార్జ్ కె.వెంకటేష్

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్ర ప్రజల అరవై ఏళ్ళ రాష్ట్ర సాకారాన్ని నెరవేర్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె. వెంకటేష్ అన్నారు.చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం లాల్ దర్వాజా మోడ్ నెహ్రూ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గం ఇంచార్జ్ కె.వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తెలంగాణ అమరవీరులకు జోహార్,సోనియా గాంధీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ అనేక మంది త్యాగాల వల్ల సాధించిన తెలంగాణ నీళ్ళు,నిధులు,నియామకాల కోసం సాధించిన తెలంగాణాలో నీళ్ళు,నిధులు,నియామాలు కలగానే మిగిలిపోయాయని అన్నారు. కేవలం కెసిఆర్ కుటుంబానికే నీళ్ల నిధులు నియామకాలు అందుతున్నాయని అన్నారు.తెలంగాణ లో అన్నివర్గాలకు న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ తో నే సాధ్యం అవుతుందని రాబోయే ఎన్నికలలో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోని వచ్చి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలి అని వెంకటేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.సురేష్ బాబు,టి.చంద్రశేఖర్,మూసా ఖానీం,హైదర్ జాఫ్రి,నవీన్ కుమార్,కృష్ణ యాదవ్,వికాస్,రఘు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గురించి మాట్లాడే నైతికత కిషన్ రెడ్డికి లేదు : మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట. జూన్ 2:తెలంగాణలో ఉనికి కోసమే బీజేపీ పడరానిపాట్లు పడుతుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎద్దేవాచేశారు. తెలంగాణ గురించి మాట్లాడే నైతికత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి లేదని తేల్చిచెప్పారు. అంతగా ప్రేమ ఉంటే ఇక్కడి అవసరాలకు అనుగుణంగా నిధులు తెచ్చి మాట్లాడితే విశ్వసనీయత పెరుగుతుందని అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంత్రి మీడియా తో మాట్లాడారు.

ఉద్యోగాల కల్పన పై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, ప్రధాని నరేంద్ర మోదీ సొంతరాష్ట్రం గుజరాత్‌లో 25 సంవత్సరాలుగా బీజేపీ ఎలుబడిలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అన్ని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. డబుల్ ఇంజిన్ సర్కార్లు అంటూ గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ గుజరాత్ లో ఒరగపెట్టింది ఏమి లేదని దుయ్యబట్టారు.

సరైన ప్రత్యామ్నాయం లేకనే కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచిందన్నారు. కాంగ్రెస్,బీజేపీ లకు ప్రత్యామ్నాయం ఉన్న చోట కాంగ్రెస్, బీజేపీయేతరులే విజయం సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం అప్పులు తెచ్చి అదానీ(ంటజీనితి) , అంబానీ(ంఎఎజీనితి)లకు పంచిపెడుతుంటే తెలంగాణలో ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు పెడుతున్నామన్నారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 40 శాతం ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని విమర్శించారు.అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. రాష్ట్రం పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేశంలో కాంగ్రెస్ బలహీన పడుతుందని పేర్కొన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు బీఆర్ఎస్ వెంటే ప్రజలు ఉంటారని స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో లాభ పడ్డ రాష్ట్రాలు లేవని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీది కీలక పాత్ర.. సజ్జనార్

హైదరాబాద్, జూన్2: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీది కీలక పాత్రని, సకల జనుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగులు ప్రధాన భూమిక పోషించారని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనార్, ఐపీఎస్ అన్నారు. తమ జీవితాలను, ఉద్యోగాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ కోసం ఆర్టీసీ ఉద్యోగులు పోరాడారని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ లోని బస్ భవన్ ప్రాంగణంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరులకు నివాళులర్పించారు. టీఎస్ఆర్టీసీ భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం సజ్జనర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులు 2011, సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 17 వరకు 29 రోజులపాటు సకల జనుల సమ్మెను కొనసాగించారన్నారు. ఈ సమ్మెలో పెద్దఎత్తున 56,604 మంది ఉద్యోగులు పాల్గొని స్వరాష్ట్ర సాధనకు నిర్విరామంగా కృషి చేశారన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని బస్సు చక్రాలను ఆపడం వల్లే సకల జనుల సమ్మె విజయవంతమైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అనేక ఉద్యమాలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొని తమ పోరాట స్ఫూర్తిని చూపారని కొనియాడారు. వివిధ రూపాల్లో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎంతో మందిని ఉద్యోగులు చైతన్య పరిచారని గుర్తు చేశారు. కొందరు ఉద్యోగులు తమ పాటలు, రచనలు, నాటకాల ద్వారా ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో పాల్గొని.. రాష్ట్రం ఏర్పడేవరకు నిరంతరంగా ఉద్యమంలో ముందువరుసలో ఉద్యోగులు నిలవడం నంస్థకు గర్వకారణమని ప్రశంసించారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ఎంతో మంది అమరులయ్యారని, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టీఎస్ఆర్టీసీ కుటుంబం తరపున అమరులకు ఘన నివాళులర్పిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో గత 9 ఏళ్లలో టీఎస్ఆర్టీసీలో అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. ప్రజల ప్రోత్సాహం, అదరాభిమానాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మెరుగైన, నాణ్యమైన సేవలను అందిస్తూ టీఎస్ఆర్టీసీ ముందుకు దూసుకుపోతోందని, భవిష్యత్ లోనూ మరెన్నో కార్యక్రమాలను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తుందని చెప్పారు. ప్రజల సహకారం, ఉద్యోగుల కృషితో టీఎస్ఆర్టీసీకి ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, సీఎంతో రఘునాథరావు, చీఫ్ మేనేజర్ ప్రాజెక్ట్స్ విజయ్ కుమార్, సీటీఎం జీవనప్రసాద్, సీఈఐటీ రాజశేఖర్, సీఎఫ్ఎం విజయపుష్ప, బిజినెస్ హెడ్ సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం కోర్టు జడ్జి

తిరుపతి, జూన్2: తిరుమల దివ్యక్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో తిరుమల గిరులు కిటకిటలాడుతున్నాయి. కొండపై ఉన్న కంపార్ట్‌మెంట్లు పూర్తిగా భక్తులతో నిండి ఏటీ గెస్ట్‌హౌజ్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు.

నిన్న శ్రీవారిని 62,407 మంది భక్తులు దర్శించుకోగా 33,895 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.4.56 కోట్లు వచ్చిందని తెలిపారు. కాగా శుక్రవారం స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. రామసుబ్రహ్మణ్యం దంపతులు స్వామివారిలో సేవలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీటీడీఈవో ఏవీ ధర్మారెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. పూజల అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువతో సన్మానించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి స్వామివారి అభిషేక సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

రూ.32వేల కోట్లతో సూర్యాపేట జిల్లా సమగ్రాభివృద్ధి : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, జూన్ 2: గడిచిన తొమ్మిదేండ్లలో సూర్యాపేట జిల్లాలో రూ.34 వేల కోట్లతో సమగ్రాభివృద్ధి జరిగిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అంతకు ముందు పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ..ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల వల్ల వ్యవసాయం, విద్యుత్, విద్యా ,వైద్య రంగాలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని వెల్లడించారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర జీడీపీ 13.02 శాతానికి పెరిగిందన్నారు. కరోనా కుదుపు నుంచి అనతికాలంలోనే తెలంగాణ బయట పడి సుస్థిరంగా ముందుకు సాగుతుందని తెలిపారు.

2017-18 నుంచి 2021-22 సంవత్సరాల మధ్య కాలంలో దక్షిణాది రాష్ట్రాలలో తెలంగాణ అత్యధిక తలసరి ఆదాయ వృద్ధి రేటు 11.08 శాతంతో రికార్డ్ సృష్టించిందన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ అని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నీతి ఆయోగ్ నివేదికలో పేర్కొందని స్పష్టం చేశారు. జిల్లాలో వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న నీటిపారుదల, ఆయకట్టుల అభివృద్ధికి రూ. 2,445.47 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.1,558.18 కోట్లు, మిషన్ భగీరథ కు రూ.1,216 కోట్లు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రూ. 22.50 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఆయన వెల్లడించారు.

రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం కేవలం 6 గురుకులాలు ఉన్న సూర్యాపేట జిల్లాలో రాష్ట్రం ఏర్పాటు తరువాత 19 గురుకులాలు, రెండు డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్రం ఆవిర్భావ అనంతరం పురపాలక సంఘాల అభివృద్ధికి రూ. 556.57 కోట్లు, పట్టణ పేదరిక నిర్మూలనకు రూ.1456.20 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.6180.90 కోట్లను వెచ్చించినట్లు వివరించారు. అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యంతో పాటు అధికారుల నిరంతర కృషి ఉందని ప్రశంసించారు.

దశాబ్ది కాలంలోనే ప్రగతిశీల రాష్ట్రంగా తెలంగాణ : మంత్రి గంగుల

కరీంనగర్, జూన్2: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన దశాబ్ది కాలంలోనే ప్రగతిశీల రాష్ట్రంగా ఎదిగిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రగతి నివేదిక రూపంలో వెల్లడించారు.పదేళ్ల ప్రాయంలోనే రాష్ట్రం దేశానికే అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఆరితేరిందని కొనియాడారు. తెలంగాణ సమాజం ఆత్మగౌరవం, స్వయం ఆస్తిత్వంతో ఐశ్వర్యవంతంగా నిలదొక్కుకుందని పేర్కొన్నారు . తెలంగాణ అంటే ప్రవహించే నదులను కలిపిన కాళేశ్వరం ప్రాజెక్టు గుర్తుకు వస్తుందని అన్నారు. తెలంగాణలో ప్రతి రైతు తమకు బంధువు దొరికాడని సంతోషిస్తున్నారు.

ఇరవై నాలుగు గంటల కరెంటు, చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయని వివరించారు. వృద్ధులకు ఆసరా, డబుల్ బెడ్ రూం ఇండ్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో తెలంగాణ ముఖచిత్రమే మారిందన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రపంచ స్థాయిలో విస్తరిస్తున్న ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎందరినో ఆశ్చర్యపరుస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఇటీవల నిర్మించబడిన ఎత్తైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, అతి సుందరమైన సచివాలయం చారిత్రాత్మకమైన చార్మినార్, గోల్కొండ వరసన నిలబడుతున్నాయని తెలిపారు.

తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది

తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది' అని చెప్పుకునే స్థాయికి రాష్ట్రం చేరుకోవడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం' మని అన్నారు. 2013-14 సంవత్సరంలో 1,12,162 రూపాయలు ఉన్న రాష్ట్ర తలసరి ఆదాయం, 2022-23లో 3,08,732 రూపాయల వరకు చేరుకున్నదని వెల్లడించారు. ఇది జాతీయ సగటు అయిన రూ. 1,72,000 కంటే 79 శాతం ఎక్కువని అన్నారు. జాతీయ తలసరి ఆదాయంకన్నా తెలంగాణ తలసరి ఆదాయం రూ. 1,36,732 ఎక్కువగా ఉందని వివరించారు.

రైతు బంధు పథకం

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధాల రంగాలకు అప్పటి ప్రభుత్వాలు కేవలం రూ.7,994 కోట్ల నిధులు ఖర్చు చేయగా, రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి 2023 జనవరి వరకు తెలంగాణ ప్రభుత్వం లక్షా 91 వేల 612 కోట్ల రూపాయలు, 20 రెట్లు నిధులు అధికంగా ఖర్చు చేసిందన్నారు. రైతు బంధు పథకం ద్వారా కరీంనగర్ జిల్లాలో 2018 నుంచి ఇప్పటి వరకు 1,81,908 మంది రైతులకు 1556.63 కోట్ల రూపాయలను వారి ఖాతాలలో జమచేశామని మంత్రి పేర్కొన్నారు.

ఆసరా పింఛన్లు

వివిధ పింఛన్ల ద్వారా 1,41,344 మంది లబ్ధిదారులకు రూ.3086.60 కోట్లు చెల్లించామని మంత్రి వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా 32,693 మంది లబ్ధిదారులకు రూ.298 కోట్లను అందించామన్నారు. జిల్లాలో రెండు విడతలుగా కంటివెలుగు కార్యక్రమం ద్వారా 10 లక్షల మందికి కంటి పరీక్షలను నిర్వహించామని తెలిపారు. 21 రోజుల పాటు కొనసాగే దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ప్రజలను కోరారు.

రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మెదక్, జూన్2: (నేటినిజం ప్రతినిధి):జూన్ 3న రైతు దినోత్సవాన్ని జిల్లాలోని 76 రైతు వేదికల వద్ద ఘనంగా నిర్వహించాలని, ప్రతి రైతు వేదిక వద్ద 1000 మంది రైతులు పాల్గొనేలా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా జాగ్రత్తగా తరలించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. శుక్రవారం రాష్ట్రావతరణ వేడుకల అనంతరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 3 నుండి 5 వరకు నిర్వహించు కార్యక్రమాలపై అధికారులు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రైతు వెకిలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ లను అందంగా అలంకరించి డప్పులు, వాయిద్యాలతో ఊరేగింపుగా రైతు వేదికల వద్దకు పర్యవేక్షించాలన్నారు. ప్రతి కేంద్రాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని, సమావేశంలో రైతులకు పంటలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని, అలాగే రైతులకు ప్రభుత్వం అందించిన రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్తు తదితర అంశాలపై లబ్ధి పొందిన రైతులతో మాట్లాడించాలని సూచించారు. సభలో గ్రామా వారీగా రైతు వారీగా వ్యవసాయ వితరణాధికారులు ప్రోగ్రెస్ రిపోర్ట్ చదివి వినిపించాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖలు ప్రచురించిన కార్పోతరాళు ,గోడ పత్రికలు ఆవిష్కరించి పంపిణీ చేయాలన్నారు. ,వెయ్యి మంది రైతులకు మంచి భోజనం పెట్టాలన్నారు. అణువైన స్థలంలో భోజన ఏర్పాట్లు చేయాలని అవసరమైన షామియానాలు, కుర్చీలు, త్రాగునీరు సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. రైతు వేదికలను అందంగా అలంకరించి పండగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. రైతు వేదికలలో వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు అన్ని అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన బ్యానర్లు, ఫ్లెక్సీలు పెట్టాలన్నారు. రైతు వేదికలతో పాటు విత్తన,రసాయన ఎరువుల దుకాణాలు, రైతు ఆగ్రో సేవా సంస్థలు, మండల వ్యవసాయ కార్యాలయాలు, పాక్స్ కేంద్రాలు అన్ని కూడా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. 21 రోజుల పాటు జరుగు దశాబ్ది ఉత్సవాలలో ప్రతి కార్యాలయం దశాబ్ది ఉత్సవాల లోగోలను పెట్టుకోవాలని, కార్యక్రమం ఉన్న మూడు రోజుల పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు . జిల్లాలోని అన్ని పరిశ్రమలు, పెట్రోల్ బంకులు , చౌక ధరల దుకాణాలు, రైస్ మిల్లులు, గోదాములు మత్స్య సహకార సంఘ భవనాలు, ఇళ్ల అన్ని కేంద్రాలలో దశాబ్ది ఉత్సవాల లోగో, ఫ్లెక్సీల ఏర్పాటుతో పాటు లైటింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటూ సర్టిఫికెట్ అందజేయాలని అధికారులకు సూచించారు. వచ్చే జూన్ 2 వరకు్య్ల ముందస్తు అనుమతితో ఫంక్షన్ హాళ్లు బుక్ చేసి తగు ఏర్పాట్లకు సిద్ధం చేసుకోవలసిందిగా సూచించారు. ఇది ఏ ఒక్క శాఖకో సంబంధిన దని కాకుండా అందరు అధికారులు సమిష్టి భాగస్వామ్యంతో పనిచేసి కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు యేసయ్య, వెంకటి శైలేష్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, వినాయశేఖర్ రెడ్డి, ఆశా కుమారి, బ్రహ్మాజీ, రజిని, సాయిబాబా, విజయలక్ష్మి, జెంలా నాయక్, ఖాసీం , కరుణ తదితర అధికారులు పాల్గొన్నారు

వేములవాడ న్యాయమూర్తిని సన్మానించిన న్యాయవాదులు

రాజన్న సిరిసిల్ల, జూన్2:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చిన న్యాయమూర్తి జ్యోతిర్మయిని శుక్రవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించి సత్కరించారు. మర్యాదపూర్వకంగా న్యాయవాదులు కలిసి ఈ సత్కారాన్ని అందించారు. ఇక్కడ సబ్ కోర్ట్ న్యాయమూర్తి సత్తు రవీందర్, ఏపిపి విక్రాంత్, ఏజీపీ సదానందం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట రాజు, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, అనిల్ కుమార్, గోపి కృష్ణ, సంటి సుజీవన్, కాతు బండ నరసింగరావు ,శంకర్, అంజయ్య, లింగాల నారాయణరావు, కందుల క్రాంతి కుమార్, నాగుల సంపత్, బొడ్డు ప్రశాంత్,నాయీమా నాసారి సుజాత, అన్నపూర్ణ ఉన్నారు.

ప్రగతి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ : మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, జూన్ 2:దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని రాష్ట్రకార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మంత్రి మల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు ఈ నందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకు పోతుందని అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ మోడల్‌గా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు పొందుతుందున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో టీఎస్ ఐపాస్ కింద 4089 పరిశ్రమలు ఏర్పడి రూ. 10 వేల 169 కోట్ల పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. దీనివల్ల లక్ష 80 వేల మందికి ఉపాధి లభించిందన్నారు.ప్రభుత్వం చేపట్టిన పథకాల వల్ల వ్యవసాయం గణనీయంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. రైతుబంధు, రైతుబీమా, నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందించడంతో రైతులలో ధీమా పెరిగిందన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా 118 బస్తీ దవాఖానలు మంజూరు చేయగా 94 బస్తీ దవాఖానలను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో లక్షా 48 వేల మందికి ఆసరా పింఛన్లను ప్రభుత్వం అందిస్తుందన్నారు.

మన ఊరు-మన బడి

మన ఊరు-మన బడి కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధికి మొదటి దశలో రూ. 72 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వివరించారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలలో 61 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మెరుగైన ప్రజా జీవనానికి పోటీపడుతున్నాయని అన్నారు. కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగ్యస్త, పోలీసు అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సెల్ఫ్‌హెల్ప్ మహిళ సంఘాల గ్రూప్‌లకు చెక్కులు

సెల్ఫ్‌హెల్ప్ మహిళ సంఘాల గ్రూప్‌లకు ప్రభుత్వం రూ. 18 కోట్ల 35 లక్షల చెక్కును డీఆర్‌డీఏ అధికారిణి పద్మజారాణికి అందించారు. మెప్మా అధికారులకు రూ. 16 కోట్లు చెక్కులను మంత్రి అందజేశారు. విధులల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి మంత్రి మల్లారెడ్డి ప్రశంసా పత్రాలతో పాటు అవార్డులను అందజేశారు. 25 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, కలెక్టర్ అమోయ్‌కుమార్, పోలీస్ కమిషనర్ స్టీవెన్ రవీంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, డీసీపీ సందీప్, ఆర్డీవోలు రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు విజయవంతం : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, జూన్2:తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు ఉండే విధంగా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన ప్రణాళికలు సత్ఫలితాలనిస్తున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తొమ్మిదేండ్ల పాలనలో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని వెల్లడించారు.శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై స్టేడియం వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజారంజక పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. సంక్షేమ రంగంలో తెలంగాణ దేశానికి నెంబర్ వన్‌గా నిల్చిందని అన్నారు.నిరంతరం ప్రగతిశీల రాష్ట్రంగా తెలంగాణ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్‌గుప్తా, యెగ్గే మల్లేశం,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీశ్, అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శ్రీధర్, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, శంకరమ్మ, సరూర్‌నగర్ తహసీల్దార్ జయశ్రీ తదితరులు ఉన్నారు.

కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా రెండేళ్ల చిన్నారి

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);హైదరాబాద్ ఎల్బీ నగర్ లో విషాదం చోటు చేసుకుంది. కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా రెండేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. మన్సూరాబాద్-ఎల్బీనగర్ మార్గంలో రోడ్డు పై కారు ఆపిన డ్రైవర్ హఠాత్తుగా కారు డోర్ తీశాడు. అదే సమయంలో అటుగా వచ్చిన బైక్‌కు కారు డోర్ తగిలింది. దీంతో బైక్‌పై ఉన్న దంపతులు సహా రెండేళ్ల చిన్నారి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ధనలక్ష్మి (2) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. పాప తల్లిదండ్రులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మంత్రి కృషితో ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

- జర్నలిస్టుల పక్షాన పోరాడింది మీమే..!!
- అండగా నిలిచేది మేమే..!!
- టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- ప్రెస్ క్లబ్ లో ఘనంగా దశాబ్ది ఉత్సవ వేడుకలు
- భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు

ఖమ్మం, జూన్2: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణలో నాటి నుంచి నేటి వరకు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సారధ్యంలో సాగిన ఉద్యమాల ఫలితంగా జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని, నాడు వంట వార్పు నుంచి నేడు ఇళ్ల స్థలాల సాధన వరకు అనేక ఉద్యమాలు, ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు, దీక్షలు చేపట్టిన ఘనత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ దేనని ఆ సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు.తమ సంఘం అనేక విజ్ఞప్తుల మేరకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పందించి ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని ఆనాడు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జాతీయ జెండాను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆట్టహాసంగా ఆవిష్కరించారు.ఈ వేదికలకు టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.జర్నలిస్టుల పక్షాన కొట్లాడి పోరాడేది తమ యూనియన్ అని, ఒక నిబద్ధతతో కూడిన భావజాలంతో ముందుకు వెళుతున్నామని, తాము చేసిన పోరాట ఫలితంగా త్వరలో ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాబోతున్నాయని అన్నారు.కొందరు చేసే తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని,మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేస్తారనే నమ్మకం జర్నలిస్టులలో ఉన్నదని, ఆయన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ...గతంలో ఎన్నడూ లేనివిధంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అభివృద్ధి జరుగుతుందని, ఆకుతోట ఆదినారాయణ ఇచ్చిన సూచనలు, సలహాలు మేరకు ప్రెస్ క్లబ్ కమిటీ కృషి చేయడం అభినందనీయం అన్నారు.జర్నలిస్టులు ఐక్యతతో సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో భాగంగా పదవ తరగతిలో పదికి పది జిపిఏ మార్కులు సాధించిన టీవీ9 జర్నలిస్ట్ శ్రీధర్ శర్మ కుమార్తె లక్ష్మి ఆశ్రితను, సీనియర్ వార్త సబ్ ఎడిటర్ నారాయణ రావు, సీనియర్ జర్నలిస్ట్ శెట్టి విజేత, సీన

వ్యవసాయ శాఖ కరపత్రాలను ఆవిష్కరించిన మంత్రి కె తారక రామారావు

రాజన్న సిరిసిల్ల, జూన్2:(నేటి నిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో రాష్ట్ర మంత్రి కే తారక రామారావు వ్యవసాయ శాఖ ముద్రించిన మన "తెలంగాణ దేశానికి అన్న పూర్ణ", "వానాకాలం వారిని ముందస్తుగా సాగు చేద్దాం" అనే ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ విషయాల పై జిల్లా రైతులను చైతన్యం చేసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని మంత్రి శ్రీ తారక రామారావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

ఈనెల 14 నుంచి పవన్ కల్యాణ్ వారాహి యాత్ర : నాదెండ్ల

అమరావతి, జూన్2:జనసేనాని పవన్ కల్యాణ్ వారాహి యాత్రకు ముహూర్తం ఖరారైందని, ఈనెల 14 నుంచి పవన్ వారాహి వాహనం రోడ్డెక్కుతుందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది. పీఏసీ సభ్యులతో నాదెండ్ల మనోహర్ సమావేశమై పవన్ పర్యటనపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ? వారాహి వాహనం ద్వారా యాత్ర చేపడుతున్నామని వెల్లడించారు. జనసేన యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ ఖరారైందని తెలిపారు. తొలి విడతగా తూర్పు గోదావరి జిల్లాలోని నియోజకవర్గాల్లో పవన్ వారాహి యాత్ర ఉంటుందని చెప్పారు. అన్నవరం క్షేత్రంలో ప్రత్యేక పూజల అనంతరం వారాహి యాత్ర ప్రారంభమవుతుందని వివరించారు.

ప్రారంభ యాత్ర అన్నవరం నుంచి భీమవరం వరకు సాగుతుందని ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ రూరల్, ముమ్మిడివరం, రాజోలు, పి.గన్నవరం, నరసాపురం నియోజకవర్గాల్లో పవన్ తొలివిడత యాత్ర సాగుతుందని నాదెండ్ల వెల్లడించారు. యాత్రలో భాగంగా వివిధ వర్గాలతో కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో అందరినీ కలుపుకుని ముందుకు పోతామని వెల్లడించారు. జనసేన ద్వారా ప్రజలకు భరోసా కల్పించేలా యాత్ర ఉంటుందని నాదెండ్ల వివరించారు. జనసేన యాత్రతో క్షేత్రస్థాయిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

వేములవాడ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

-టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా

రాజన్న సిరిసిల్ల, జూన్2:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో జర్నలిస్టుల పాత్రమరువలేనిదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వేములవాడ ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో అంబరాన్ని అంటేలా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు చేసిన ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ జర్నలిస్టుల సమాజానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం, కుటుంబానికి పెన్షన్, కరోనాతో మరణించిన జర్నలిస్టులకు రెండు లక్షల ఆర్థిక సహాయంతో పాటు పెన్షన్ సౌకర్యం, కరోనా వ్యాధితో ఇబ్బందులు పడిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందజేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మీడియా అకాడమీ దేశంలో ఆదర్శవంతంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ జర్నలిస్టులకు రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో జర్నలిస్టులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది. బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మీడియా అకాడమీ చేస్తున్న కృషిని అభినందించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం జర్నలిస్టులకు సంక్షేమ ంతో పాటు శిక్షణ అందిస్తున్నారన్నారు. ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో సీనియర్ పాత్రికేయులు సయ్యద్ తాహెర్ పాషా, రేగుల రాంప్రసాద్, మహమ్మద్ అజీమ్, కొలిపాక నరసయ్య, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, బండి రజనీకాంత్,బండి శ్రీకాంత్, బండి హరీష్,అబ్బగొని రవీందర్, జితేందర్ రావు,దుబ్బెటి ప్రవీణ్ , బూర్ల, ప్రదీప్, కృష్ణా రెడ్డి, గంగాధర్, విష్ణు లతోపాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వృద్ధులకు వస్త్రాలు పంపిణీ

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ కాకుమాను లౌర్దు జ్యోతి తెలంగాణా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఉప్పర్‌పల్లి హైదరాబాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆఫీస్ లో తెలంగాణా తల్లి విగ్రహాలిని పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు పోలంకి జగదీష్ కుమార్. పోలంకి ఉషా రాణి. కాకుమాను ప్రవీణ్ కుమార్. బి.శ్రీనివాస రెడ్డి. జి.జగదాంబ.శాంత కుమారి. దీప్య మురుగన్. పి.యాదమ్మ రాణి. శేషు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బహుదూర్ పల్లి లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం కోసం నూతన వస్త్రాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జి రాజు ఎం ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు

గోవాలో తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు నేడు ఆకుపచ్చటి జెండాను చూపెట్టనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్2:ఈ వందే భారత్ ముంబయి మరియు గోవాల మధ్య యాత్ర ను దాదాపు గా ఏడున్నర గంటల లో పూర్తి చేస్తుంది; ఈ మార్గంలో ప్రస్తుతం నడుస్తున్న అత్యంత వేగవంతమైన రైలు తో పోలిస్తే వందే భారత్ రైలు యాత్ర లో సుమారు ఒక గంట కాలం ఆదా అవుతుంది ఈ రైలు ప్రయాణికుల కు ప్రపంచ శ్రేణి అనుభవాన్ని అందించడం తో పాటు గా పర్యటన కు ఊతాన్ని అందిస్తుంది ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గోవా లో తొలి వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు కు జూన్ 3వ తేదీ న ఉదయం పదిన్నర గంటల కు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ప్రారంభసూచకంగా ఆకుపచ్చటి జెండా ను చూపెట్టి ఆ రైలు ను బయలుదేరదీయనున్నారు.

'మేక్ ఇన్ ఇండియా' మరియు ఆత్మనిర్భర్ భారత్ ల తాలూకు ప్రధాన మంత్రి దార్శనికత కు అనుగుణం గా, అధునాతనమైన వందే భారత్ ఎక్స్ ప్రెస్ ముంబయి- గోవా మార్గం లో సంధానాన్ని మెరుగుపరచనుంది;

ఆ ప్రాంత ప్రజల కు వేగవంతమైనటువంటి మరియు సౌకర్యవంతమైనటువంటి ప్రయాణ మాధ్యాన్ని ఈ రైలు అందించనుంది. ఈ రైలు దేశం లో నడిచేటటువంటి 19వ వందే భారత్ రైలు కానున్నది.

ఈ రైలు ముంబయి లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ మరియు గోవా లోని మడ్ గాఁవ్ స్టేషనుల మధ్య నడుస్తుంది. ఇది యాత్ర ను ఇంచుమించు ఏడున్నర గంటల లో పూర్తి చేస్తుంది.

దీనితో ఈ రెండు స్థానాల మధ్య ప్రస్తుతం అత్యంత వేగం గా నడుస్తున్న రైలు తో పోలిస్తే సుమారు ఒక గంట యాత్రా కాలం ఆదా అవుతుంది.

దేశీయం గా తయారు చేసిన ఈ రైలు కు ప్రపంచ శ్రేణి సౌకర్యాలను మరియు కవచ్ సాంకేతికత సహా అత్యాధునిక భద్రత సాధనాల ను జతపరచడమైంది.

ఈ రైలు రెండు రాష్ట్రాల లో పర్యటన ను ప్రోత్సహిస్తుంది.

జిజ్ఞాస రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతలకు ఆత్మీయ సన్మానం

రాజన్న సిరిసిల్ల, జూన్2:(నేటినిజం ప్రతినిధి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల (అగ్రహారం) విద్యార్థులు జిజ్ఞాస కామర్స్ స్టూడెంట్స్ స్టడీ ప్రాజెక్ట్స్ లలో రాష్ట్ర స్థాయి బహుమతిని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల పూర్వ విద్యార్థి అయిన చిలుముల జయవర్ధన్ కళాశాల అభివృద్ధిని, ఎల్లవేళలా విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా జిజ్ఞాస రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతిని సాధించిన విద్యార్థులు వి.సుష్మ, ఏం.లహరిక, జి.యశ్వంత్, పి.అనిరుధ్, ఈ. రాజేష్ మరియు ప్రాజెక్ట్ సూపర్వైజర్ డాక్టర్ ఎమ్. మల్లారెడ్డి, కామర్స్ విభాగ అధ్యాపకులు వై.నర్సయ్య, జిజ్ఞాస కోఆర్డినేటర్ డాక్టర్ అప్సర్ ఉస్మాని మరియు ప్రోత్సాహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ గారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10 సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ జ్ఞాపికలను అందజేసినట్టు జయవర్ధన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్, ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ ఎమ్.మల్లారెడ్డి, జిజ్ఞాస సమన్వయకర్త డాక్టర్ అప్సారి ఉస్మాని, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు రాజేష్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్లు, అధ్యాపకులు డాక్టర్ ఎన్.రమాదేవి డాక్టర్ ఎం.ప్రభాకర్ కే.రాజేష్, వై.నారాయణ, వై నర్సయ్య, డాక్టర్ కేవై కరుణ, కే. మధుబాబు, ఎం.దీపిక, డాక్టర్ ఆర్. అర్జున్, ఎం.డి.ఫకీర్ బాబా,ఎల్.రమేష్ బాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అమరులు, యువత, విద్యార్థుల కలలు నెరవేరలేదు

-ప్రతి ఇంటికి ఉద్యోగం, కడుపు నిండా అన్నం, కోసమే నాడు బలిదానాలు.

-ఇష్టారాజ్యంగా ఖర్చు చేసి టైంకు నెల జీతాలు ఇవ్వలేని దుస్థితి

-ఖజానా ఖాళీ చేసిన నియంతృత్వ పాలనకు ప్రజలు ముగింపు పలకాలి .

-తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు.

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); శుక్రవారం ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం ఒక చరిత్ర అని.. ఆ చరిత్రలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అనుకూలంగా తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకుందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ విద్యార్థులు, యువత, అమరవీరులు కలలుగన్న సమసమాజం రాలేదని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. " 1969 తెలంగాణ ఉద్యమ సందర్భంలో మేము యువకులుగా ఉన్నాం. ఆనాడు యువకులుగా ఉన్న విద్యార్థులు తుపాకులకు ఎదురొడ్డి పోరాటం చేసి అమరులయ్యారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం రావడం లేదని యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీస్ కిష్టయ్య, శ్రీకాంతాచారి వంటి వారు ఆత్మబలి దానాలు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నది ఏమిటి అనేది అందరూ ఆలోచించాలి. ప్రతి వ్యక్తి కోరుకున్నది కడుపునిండా అన్నం, ప్రతి ఇంటికి ఉద్యోగం, ఆర్థికంగా బాగుండాలని పోరాటం చేశారు. వారి కలలు నెరవేరలేదు" కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక అసలే అభివృద్ధి జరగలేదా అంటే కొంత జరిగిందని.. కానీ ఏది జరగాలో అది జరగలేదన్నారు. పాత సచివాలయాన్ని కూల్చి కొత్త సచివాలయాన్ని కట్టే ముందు.. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చామా యువత ఎందుకు పోరాటాలు చేశారు? అని ఆలోచించాల్సిన అవసరముందన్నారు. ప్రొఫెసర్ కోదండరామ్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన సకల జనుల సమ్మెలో ప్రతి వ్యక్తీ పాల్గొని రాష్ట్రాన్ని స్తంభింపజేశారని, ఆ తర్వాతనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. "తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం చేసిన పనులను బేరీజు వేస్తున్నాం. ఇష్టారాజ్యంగా ధరలు పెంచడం, ఖజానాను ఖాళీ చేయడం, జీతాలు ఇవ్వలేని పరిస్థితి వంటివి చూస్తున్నాం. ప్రభుత్వంలో ఉద్యోగాలు చేసుకుంటున్న బడుగు, బలహీనవర్గాలకు చెందిన ప్రతి వ్యక్తి తనకు ఏరోజు జీతం వస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ప్రజలు కోరుకున్న తెలంగాణ రాష్ట్రం రావాల్సిన అవసరం మున్నది. ఈ దుష్ట పాలన పోవాలి. అమరవీరుల సాక్షిగా యువత, ప్రజలు ఆలోచించాలి. సమస్యలపై ఎవరైనా నోరెత్తితే పోలీసులు కేసులు పెడుతున్నారు. వీటికి స్వస్తి పలకాల్సిన అవసరమున్నది. ప్రజలు స్పష్టంగా తెలుసుకున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు సరైన సమాధానం చెబుతారు" అని కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, సామభూపాల్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు జక్కలి ఐలయ్య యాదవ్, అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు నెల్లూరి దుర్గాప్రసాద్, సూర్యదేవర లత, మీడియా వ్యవహారాల కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు సాయి తులసి, పెద్దోజు రవీంద్రాచారి, మూతినేని సైదేశ్వర్ రావు, సంధ్యపోగు రాజశేఖర్, మందూరి సాంబశివ రావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు కె. వెంకటరాములు, అన్నపూర్ణ, టీఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.కె. బోస్, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు షకీలారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పోలంపల్లి అశోక్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరామచందర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

పలకరింపులు - పరామర్శలు- ఆశీర్వాదాలు

-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

ఖమ్మం, జూన్2: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం, చింతకాని, వైరా, సుజాతనగర్, పాల్వంచ, పినపాక, మణుగూరు, లక్ష్మీదేవిపల్లి తదితర మండలాల్లోని పలు గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాలలో పలు కుటుంబాలను ఆత్మీయంగా పలకరించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. వివాహాది శుభకార్యక్రమాలకు హాజరై ఆశీర్వాదాలు అందజేశారు. నూతన పట్టువస్త్రాలను కానుకగా అందజేశారు. పలు ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డాక్టర్ తెల్లం వెంకట్రావ్, డాక్టర్ కోటా రాంబాబు, సుధాకర్, విజయబాయి, ఊకంటి గోపాలరావు, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, గుమ్మా రోషయ్య, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివ రామకృష్ణ తదితరులున్నారు.

భారతదేశానికి తెలంగాణ రాష్ట్ర ఆదర్శం

- ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి

రాజన్న సిరిసిల్ల, జూన్2: (నేటినిజం ప్రతినిధి): భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శమని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను, డైరెక్టర్ లతో కలిసి ఆవిష్కరించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్రం ఉద్యమం గురించి సిబ్బందికి వివరించారు అమరుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాక్స్ సీఈఓ లక్ష్మణ్,వైస్ చైర్మన్ లక్ష్మీకాంత రావు, డైరెక్టర్లు, సంజీవ రెడ్డి, రాజయ్య గౌడ్, వెంకటేశం, రాజు, కొండ శేఖర్, బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి,తదితరులు ఉన్నారు.....

గ్రాడ్యుయేషన్ వేడుకలలో కిందపడిపోయిన జో బైడెన్

న్యూ డిల్లీ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కిందపడిపోయారు. కొలరాడోలో అమెరికా వైమానిక దళ అకాడమీ లో గురువారం గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న బైడెన్ ఒక్కసారిగా కాలు స్లిప్ అయ్యి కిందపడిపోయారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయన్ను పైకి లేపారు. అనంతరం బైడెన్ తన సీటు వద్దకు వెళ్లి కూర్చున్నారు. ఈ ఘటనలో అధ్యక్షుడికి ఎలాంటి గాయాలూ కాలేదని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. బైడెన్ కిందపడిపోయిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.బైడెన్ గతంలోనూ చాలాసార్లు ఇలా కిందపడిపోయారు. ఇటీవల విదేశీ పర్యటకు వెళ్లిన బైడెన్ తిరుగు ప్రయాణంలో ఎయిర్‌ఫోర్స్ వన్ ఎక్కుతూ మెట్లపై జారిపడ్డ విషయం తెలిసిందే. ఇదే కాదు, చాలా సందర్భాల్లో అధ్యక్షుడు కింద పడి వార్తల్లో నిలిచారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.